జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 66 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com







## మహాధర్నాలో టీజీఈజేఏసీ నాయకులు

సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఆవరణలో టీజీఈజేఏసీ హైద్రాబాద్ నగర నాయకులు కందూరి వెంకట్, కన్వీనర్, శ్రీ కట్కూరి శ్రీకాంత్, ఛైర్మన్ ఆద్వర్యంలో మహాధర్నాలో భాగంగా సమాచార పౌర సంబంధాల శాఖలో లంచ్ హవర్ డేమోనేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు నుండి చిన్న స్థాయి ఉద్యోగుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాన సమస్యలైన అమలు, విడుదల, జూూా రద్దు ూూా అమలు, బఖాయిలు విడుదల, ఆరోగ్య పథకం అమలు" మరియు వివిధ అంశాలపై నిరసనలు తెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయకులు శ్రీ కట్కూరి శ్రీకాంత్, శ్రీ కందూరి వెంకట్, ూూా నాయకులు కృష్ణ యాదవ్, వనజ, వెంకటేష్, సమాచార శాఖ ఉన్నతాధికారులు శ్రీయుత శ్రీ డి.శ్రీనివాస్, ఎస్. వెంకటేశ్వర్ రావు, హాష్మి, జైరాంమూర్తి, యామిని, సంపత్, గోవర్ధన్, కార్యవర్గ సభ్యులు డి.జితేందర్, సి. నాగరాజు, రాజకుమార్, అఖిల్, ఎ. అనిల్, ఎం. మీనాక్షి, ఇందిరా, టి. దుర్గాప్రసాద్, టి.స్వర్ణలత, చిరంజీవి, శ్రీకాంత్ మరియు సమాచార శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేక ద్రోహి



స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుని సస్పెండ్ చేయాలి

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి

స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనిత వ్యాఖ్యలకు నిరసిస్తూ శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

శంషాబాద్ లోని జాతీయ రహదారిపై మాజీ సిఎం కేసిఆర్, ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మల దగ్ధం

పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

## బోడుప్పల్ గాయిత్రి హిల్స్‌లో అక్రమ షెడ్‌పై సెటిలర్స్ ఫోరం కన్నెర్ర




## సంస్కారహీనుడు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ.!



భగ్గుమన్న దళిత సంఘాలు..

దళితుల పట్ల అక్కసుతో పరుష పదజాలం!

తాత మధును ఎమ్మెల్సీ నుంచి బర్తరఫ్ చేయాలి

దేశ చరిత్రలో ఏనాడు జరగని దుర్ఘటన....

దళిత వ్యతిరేకి బిఆర్ఎస్ పార్టీ..బిఆర్ఎస్ ఎంఎల్సీ

గడ్డిఅన్నారం ఏఎంసి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

అనుమతుల్లేని నిర్మాణాలపై ఫైర్.

ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి-కత్తి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట

అనుమతుల్లేకుండా షెడ్ల నిర్మాణాలు.బోడుప్పల్‌లో సెటిలర్స్ ఫోరం గర్జన బోడుప్పల్‌లో షెడ్ల దందా టౌన్ ప్లానింగ్ పై సెటిలర్స్ ఫోరం ఫైర్ 24 గంటల్లో పూర్తిగా తొలగించాలి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కత్తి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఫోరం డిమాండ్,

అక్రమ షెడ్లు కడుతున్నా. అధికారులు చూస్తున్నారా? బోడుప్పల్‌లో సెటిలర్స్ ఫోరం ఆగ్రహం

అనుమతుల్లేని నిర్మాణాలపై సమరం. గాయిత్రి హిల్స్‌లో సెటిలర్స్ ఫోరం తనిఖీ..చర్యలు తీసుకోకపోతే ఉద్యమమే!

గాయిత్రి హిల్స్‌లో అనుమతిలేని షెడ్.. క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన ఫోరం

అక్రమ నిర్మాణాలకు ఎవరి అండ? ఉన్నతాధికారులు తేల్చాలి

# సంస్కారహీనుడు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ.!

భగ్గుమన్న దళిత సంఘాలు..
దళితుల పట్ల అక్కసుతో పరుష పదజాలం!
తాత మధును ఎమ్మెల్సీ నుంచి బర్తరఫ్ చేయాలి
దేశ చరిత్రలో ఏనాడు జరగని దుర్ఘటన....
దళిత వ్యతిరేకి బిఆర్ఎస్ పార్టీ..బిఆర్ఎస్ ఎంఎల్సీ
గడ్డిఅన్నారం ఏఎంసి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి:** శాసనసభ స్పీకర్ పై పరుష పదజాలంతో దూషించడం, తెలంగాణ చరిత్రలో చీకటి రోజు అని, ఇది కేవలం స్పీకర్ కే కాదు, 4 కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానమని అన్నారు. మంగళవారం అధికారం కోల్పోయామనే అక్కసుతో దళితుల పట్ల సంస్కార హీనంగా ప్రవర్తించి, శాసనసభ స్పీకర్ పై పరుష పదజాలంతో దూషించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధుని తక్షణమే బర్తరఫ్ చేయాలని, ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో చావు డప్పు కొట్టి, ఎంఎల్సీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర దళిత విభాగం పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలనుసారం, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంకని విజయ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో, దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరిచే మాటలు మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధుని తక్షణమే బర్తరఫ్ చేసి, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

అధికారం కోల్పోయామనే అక్కసుతో...
భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన పవిత్ర పీఠంపై ఆసీనులై ఉన్న దళిత పౌరుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై, దొరల గడిల బానిస ఎమ్మెల్సీ, తాతా మధు ఇష్టానుసారంగ నోరుపారేసుకోవడం బిఆర్ఎస్ పార్టీ యొక్క దళిత వ్యతిరేక వైఖరికి అహంకారానికి నిదర్శనమని ఏఎంసి చైర్మన్ అన్నారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో దళిత నాయకత్వం ఎదుగుతుంటే చూసి ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీ సంస్కారహీనతకు పరాకాష్టగా మారిందని ఆయన అన్నారు. శాసనసభ స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటం, తెలంగాణ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని, మనందరం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మనం వ్యవహరిస్తూ, ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలని తెలిపారు.

దేశ చరిత్రలో వేనాడు జరగని దుర్మార్గం....
భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి సభ్యుడు మాట్లాడాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఇంతటి దుర్మార్గమైన మాటలు ఎవరూ మాట్లాడలేదు. సభా మర్యాదను కించపరిచిన సభ్యుడిని వెంటనే అనర్హుడిగా ప్రకటించాలని, ప్రతిపక్ష నాయకులు సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా వారిని ప్రోత్సహించిన బిఆర్ఎస్ ప్రతి పక్షనేత కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు క్యారగారి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొత్తకుర్మ శివకుమార్, రాచర్ల వెంకటేశ్వర్లు, మంకాల దాసు, కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎండి గౌస్ పాషా, సింగల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్స్ నీళ్ల భాను, దారు రాఘవేందర్, దొంతరమోని భార్గవి రాజు, రామదాస్ నాయక్, మార్కెట్ డైరక్టర్ మహేష్ గౌడ్, రమాకాంత్ రెడ్డి, బుగ్గ రాములు, కోడూరు రమేష్, ఈగల రాములు, ఏర్పుల రాజు, సతీష్, సత్య వాణి, శ్రీనివాస్ చారి, ప్రేమ్, పి రమేష్, దశరథ, భాను, సుమన్, కిరణ్, నగేష్, అయాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధును సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం చంద్రశేఖర్





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 08 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను నిర్వహిస్తూ చౌడాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.ప్రజాస్వామ్య విలువలను,రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని పేర్కొన్నారు.తాతా మధు వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం తక్షణమే స్పందించి,ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అశోక్,మండల ప్రధాన కార్యదర్శి రాము,చౌడాపూర్ సర్పంచులు నర్సింహ నాయక్,నవీన్ కుమార్, మధు,రవి, చెన్నయ్య,తుకారాం,శ్రీను అలాగే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్,బీసీ సెల్, ఎస్టీ సేల్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మన్యం,లాలు, నర్సిములు,ఇలియాస్,విభాగాల ప్రతినిధులు దామోదర్ రెడ్డి,వెంకటయ్య,చెన్నయ్యతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు సలీమ్, రాములు, గోపాల్,కృష్ణారెడ్డి, ఆంజనేయులు, రమేష్, బుచ్చయ్య, మాణికుమార్, మల్లేష్,రాజు,యాదయ్య మరియు సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




**బషీరాబాద్, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి:** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపిస్తూ, ఆయనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బషీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం బషీరాబాద్ ఎస్ఐ విఠల్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకరప్పతో పాటు పలువురు యువ నాయకులు ఎస్ఐని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, స్పీకర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతోనే ఆయనపై అవమానకరంగా వ్యాఖ్యలు చేశారనే భావన తమలో ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులపై వ్యక్తిగతంగా, సామాజిక వర్గాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.

స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను పరిశీలించి, వాటిలో చట్టవిరుద్ధ అంశాలు ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజాప్రతినిధుల మధ్య రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవాన్ని పాటించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, భీమప్ప, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నమ్య నాయక్, గోవర్ధన్ రెడ్డి, ఏవి రెడ్డి, రాజు, రమేష్ దాదా, హైమాద్, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవరీ డే క్షేత్రస్థాయి పర్యటన ప్రజలతో ముఖాముఖి

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,సర్కిల్ అధికారులు,సంబంధిత విభాగాల అధికారులు ఆర్ డబ్ల్యూ ఏ ప్రతినిధులతో కలిసి కుత్బుల్లాపూర్ జోన్, చింతల్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డి నగర్ వార్డులో క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ డబ్ల్యూ ఏ ప్రతినిధులు,స్థానిక నివాసులతో నేరుగా మాట్లాడి,వారు ఎదుర్కొంటున్న పౌర సమస్యలను తెలుసుకున్నారు.రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు, పారిశుద్ధ్యం,శ్మశానవాటిక అభివృద్ధి,వీధి దీపాలు, బస్ షెల్టర్లు, కమ్యూనిటీ సదుపాయాలు,పబ్లిక్ టాయిలెట్లు, ట్రాఫిక్ నిర్వహణ,ఆక్రమణలు తదితర అంశాలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు లేవనెత్తిన ప్రతి సమస్యను నమోదు చేసి, విభాగాల వారీగా సమీక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.సంబంధిత విభాగాలు సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించడంతో పాటు, అవసరమైన చోట ఇతర లైన్ డిపార్ట్‌మెంట్లతో సమన్వయం చేసుకుని సకాలంలో చర్యలు చేపట్టాలని సూచించారు.వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకుని,సంబంధిత విభాగాలతో సమన్వయంతో వాటి పరిష్కారానికి సీఎంసీ చర్యలు కొనసాగిస్తోంది.

# హైదరాబాద్ వెళ్లకుండా ఆశా వర్కర్లను అదుపులో తీసుకున్న శంకర్ పల్లి పోలీసులు..

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి )**



సెప్టెంబర్ 8న ఆశ వర్కర్లతో చలో హైదరాబాద్ కార్యక్రమం పిలుపుతో శంకర్ పల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లను మంగళవారం ఉదయమే శంకర్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తుంటే పోలీసులు తమను అక్కడికి వెళ్లకుండా అదుపులో తీసుకున్నారని తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్లకు నెలకు రూ.18000 లు వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరు నెలల పిఆర్సి పీరియడ్స్, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్సిడి ఆన్లైన్ చేయించకూడదని అలాగే స్కూటం డబ్బాలు వేయించకూడదని కోరారు. ఏ ఎన్ సి, పి.ఎన్.సి తదితర టార్గెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగ సెలవులు, సంవత్సరానికి 20 క్యాజువల్ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయించాలని కోరారు.50 లక్షల ఇన్సూరెన్స్, 50 వేల బట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జి ఎన్ ఎం ఉద్యోగాలలో ఆశా వర్కర్లకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆగస్టు 14న హైదరాబాద్లో ఇచ్చిన వినతి పత్రంలోని డిమాండ్స్ అన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# బైక్ టాక్సీలకు అనుమతికి గడ్కరీ పిలుపును స్వాగతిస్తున్నాం

బైక్ టాక్సీ అసోసియేషన్(బిటిఎ) అధ్యక్షుడు అమిత్ గాద్వే

**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** దేశ వ్యాప్తంగా ప్రైవేట్ ద్విచక్ర వాహనాలను బైక్ టాక్సీలుగా నడిపేందుకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చేసిన పిలుపును స్వాగతిస్తున్నట్లు బైక్ టాక్సీ అసోసియేషన్(బిటిఎ) అధ్యక్షుడు అమిత్ గాద్వే మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బైక్ టాక్సీలకు దేశ వ్యాప్తంగా ఏకరీతి, జీవనోపాధికి అనుకూలమైన విధానం అవసరమని అన్నారు. ద్విచక్ర వాహనాల ద్వారా సుమారు 8 కోట్ల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని, రాష్ట్రాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సురక్షిత, క్రమబద్ధమైన బైక్ టాక్సీ సేవల కోసం రాష్ట్ర రవాణా శాఖలతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

# సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ను విజయవంతం చేద్దాం

జిల్లా నుండి 10 వేల మందిని తరలింపునకు ఏర్పాట్లు
రంగారెడ్డిజిల్లా చైర్మన్ కన్వీనర్లు ఊటు యశ్వంత్, డాక్టర్ రామారావు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి:** రాష్ట్ర పిలుపు మేరకు సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ప్రోగ్రాం ను విజయవంతం చేయడానికి ఈరోజు రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఊటు యశ్వంత్ కన్వీనర్ డాక్టర్ రామారావ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లోని ఇబ్రహీంపట్నం డివిజన్, కందుకూరు డివిజన్, రాజేందర్ నగర్ డివిజన్ లలో అనేక కార్యాలయాలకి వెళ్లి ఉద్యోగస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి చలో హైదరాబాద్ కు సమాయత్తం చేయడం జరిగింది. ఉద్యోగస్తులు అందరు 10న చలో హైదరాబాద్ కు అందరు తరలి రావడానికి సిద్ధం గా ఉన్నారని ఉద్యోగస్తులలో మంచి స్పందన కనపడుతుందని, మరియు ఈ జిల్లా నుండి 10వేల మందికి పైగా తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తూ జిల్లా లోని ప్రతి డివిజన్ స్థాయిలలో ఉద్యోగస్థులు టీచర్స్, పెన్షనర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ రామారావు, ఎచీ+టూ సెక్రటరీ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, శాంతిశ్రీ, గోపాల్ నాయక్, వెంకటప్ప, నాగార్జున, నూతనకంటి వెంకట్, శ్రీనివాస్ మరియు టీచర్స్ యూనియన్ నాయకులు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు...

# తాండూర్ ప్రజల ఆత్మబంధువు మాజీ మంత్రి మాణిక్‌రావు

**తాండూరు పట్టణంలో రాజకీయాలకు అతీతంగా మాణిక్ రావ్ వర్ధంతి వేడుకలు**

**ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**





**తాండూరు సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :-** తాండూరు ప్రజల ఆత్మీయ బంధువుగా మాజీ మంత్రి మాణిక్ రావు అందరికీ ఆప్తుడుగా ఉన్న మహనీయుడని విద్యా వికాస్ ట్రస్ట్ చైర్మన్ మల్కూడ్ శశిప్రభ మాణిక్‌రావు గుర్తు చేశారు.మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని చించొల్లి రోడ్డు మార్గంలో గల మాజీ మంత్రి దివంగత నేత మాణిక్‌రావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యా వికాస్ సమితి ట్రస్ట్ చైర్మన్ శశిప్రభ మాణిక్‌రావు, ట్రస్ట్ సభ్యులు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శశిప్రభ మాణిక్‌రావు మాట్లాడుతూ మాజీ మంత్రి దివంగత నేత మాణిక్‌రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా తాండూరు శాసనసభ్యులుగా కొనసాగి ప్రజాసేవతో పాటు విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారని గుర్తుచేశారు. తాండూరు నియోజకవర్గంలో ని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భావితరాలకు ఉపయోగపడే విధంగా తాండూర్ నడిబొడ్డున 33 ఎకరాల విస్తీర్ణం భూమిని విద్యా వికాస్ ట్రస్ట్ కు కేటాయించడంతోపాటు అందులో పీపుల్స్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఆదర్శవంతుడిగా నిలిచారని చెప్పారు. విద్యా వికాస్ ట్రస్ట్‌కు సంబంధించిన ఆస్తులు, భూములు అన్ని కూడ విద్యాభివృద్ధికే ఉపయోగపడాలన్నదే ఆయన ఆశయమని పేర్కొన్నారు.

ట్రస్ట్ ఆస్తులను అన్యాక్రాంతం చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని ఎత్తుగడలు వేసిన అది ప్రజల సొమ్ము ప్రజల ఆస్తి అని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా మాణిక్ రావ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించడం చాలా గర్వంగా,ఆనందంగా ఉందన్నారు. యువత, విద్యార్థులు, తాండూరు ప్రజలు మాణిక్‌రావు ఆశయాలను నెరవేర్చడం కోసం కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, రామకృష్ణ, రాఘవేందర్ లు మాట్లాడుతూ మాణిక్‌రావు మహారాజ్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆనాడే బలంగా వినిపించి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాడని చెప్పారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విద్యా రంగ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన నాయకుడు గా ఆయన సేవలు మర్చిపోలేనివిని గుర్తు చేశారు.అట్టి ట్రస్ట్ భూములను పరిరక్షించడంతో పాటు వాటిలో మరిన్ని విద్యా సంస్థలను నెలకొల్పి తాండూరు ప్రాంత విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ట్రస్ట్ భూములకు సంబంధించిన వివాదం 2021లోనే హైకోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని స్పష్టం చేశారు. ట్రస్ట్ ఆస్తులను ఆక్రమించేందుకు ప్రయత్నించే వ్యక్తులపై చట్టపరంగా అడ్డు కునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సర్దాన్ ఖాన్,సుభాన్‌రెడ్డి, మాణిక్‌రావు అభిమానులు, ట్రస్ట్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యాభిమానులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతిపత్రం

**ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**తాండూర్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి**









**బషీరాబాద్, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరుగ్యారెంటీలను 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం బషీరాబాద్ మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు, మండల అధ్యక్షుడు రాజు పటేల్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజు పటేల్, పార్టీ సీనియర్ నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీ మొదటి రోజు సమావేశాలకు వెళుతున్న సమయంలో ఎమ్మెల్యేల, మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలను చూడకుండా వారిని తోచడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులను పోలీస్ స్టేషన్ కి తరలించిన ఎస్ఐ విఠల్ కొద్దిసేపటి తర్వాత సంతకాలు పెట్టుకొని విడిచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, మండల మహిళా అధ్యక్షురాలు జయమ్మ నర్సింలు, సర్పంచ్ జంగం వీరయ్య, వేణుగోపాల్ రెడ్డి ,నగేష్ ,ఉప సర్పంచ్ రజాక్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రవీందర్ సింగ్, మాజీ ఎంపిటిసి నాగేంద్రయ్య, సునీల్ ప్రసాద్, జమీర్, తాహెర్ బోండా, బాలే సాబ్, పాండు, మహేష్, శివ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థులు రాణించాలి లిజిల్లా ఎస్పీ

**ఎస్‌జీఎఫ్ వాలీబాల్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్**







**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** తాలూకా జోన్ ఎస్‌జీఎఫ్ అండర్--14 అండర్--17 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం సాల్వేడ్ గ్రామంలోని జడ్పీఎస్ హెచ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు జీవితంలో ఎంతో ముఖ్యమైనవని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, ఫిట్‌నెస్‌తో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు జీవితంలో ఎన్నో విలువైన పాఠాలను నేర్పుతాయని, ఓటమి గెలుపుకు తొలి అడుగు అని అన్నారు. ఓటములతో నిరుత్సాహపడకుండా వాటి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక డ్రీమ్ (లక్ష్యం) ఉండాలని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు స్పష్టమైన గమ్యాలను ఏర్పాటు చేసుకుని కష్టపడి పనిచేయాలని ఎస్పీ గారు సూచించారు. క్రీడల్లో ప్రతిభను చాటుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ గారు క్రీడాకారులను పరిచయం చేసుకుని, టోర్నమెంట్‌లో పాల్గొంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ ఎన్. శ్రీనివాసులు, పరిగి సీఐ కె. కొండల్ రెడ్డి, ఎంఈఓ పిఎస్ పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, ఏఎంఎస్ చైర్మన్ బి.ఎస్. అంజనేయులు, సాల్వేడ్ సర్పంచ్ లక్ష్మమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణా శాసన సభాపతి కి క్షమాపణ చెప్పాలి.

**స్పీకర్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**ఎమ్మెల్సీ తాత మధు వెంటనే స్పీకర్ కు క్షమాపణ చెప్పాలి.**

**కోట్ పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలు డాక నీలమ్మ మహేశ్వర్ రెడ్డి.**

**కోట్ పల్లి సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):**మంగళవారం రోజు కోటపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మండల సర్పంచుల సంగం అధ్యక్షులు డాక నిలమ్మ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌పై ఈ విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై చేసిన వ్యాఖ్యలు కాదని, రాజ్యాంగ వ్యవస్థను, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.సభా ప్రాంగణంలోనే ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, ప్రజాస్వామ్య విలువలకు ఇది విరుద్ధమన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు పాటు తెలంగాణ ప్రజలకు, శాసనసభకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనపై తగిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి మాధవ్, మహేశ్వర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ నబీ,మాజీ ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,బిచ్చయ్య , ఫరీద్, బిచ్చయ్య,లవ్ కుమార్, బుజ్జమ్మ,అజ్జు, శివ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బారిష్టర్ డా.మరియం కామిల్‌కు ఘన సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** లండన్ కోర్టులో మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో బారిష్టర్‌గా పనిచేస్తున్న డా.మరియం కామిల్‌ను తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, నల్సార్ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు నిరుపేదలకు చట్టాలపై అవగాహన కల్పించి, మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో బీసీఎల్, ఎంఫిల్, పీహెచ్‌డీ చేసిన డాక్టర్ కామిల్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి జ్యుడిషియల్ అసిస్టెంట్‌గా సేవలందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా.అక్తర్ అలీ, ప్రొ.ధరం పాల్, న్యాయవాదులు డా.యాసర్, వశీయుద్దీన్, డా.సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి.వేణుగోపాల్ పాల్గొన్నారు. విద్యార్థులు డా.కామిల్‌తో లండన్ న్యాయ వ్యవస్థపై ప్రశ్నోత్తరాలు నిర్వహించారు.

# ఎమ్మెల్సీ తాత మధు దిష్టి బొమ్మ తగలపెట్టిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** శాసన మండలి సభ్యులు తాతా మధు అసెంబ్లీ స్పీకర్ పై చేసిన అత్యంత అవమానకర దిగజారుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందమూళ్ళ పరమాశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ నాయకత్వం లో తాతా మధు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ స్థానాన్ని అవమానించడశీ చట్టసభల గౌరవాన్ని మంటగలిపేలా మాట్లాడిన తాతా మధు తక్షణమే అయినా పదవికి రాజీనామా చేసి స్పీకర్ కు , తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకపోతే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తాం అన్నారు,ఈ కార్యక్రమం లో యుత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మహిళలకు క్షమాపణ చెప్పాలి

**మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**సునిత లక్ష్మారెడ్డిలను అవనించడం బాధాకరం**

**తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు**





**తాండూరు సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :-** తెలంగాణ అసెంబ్లీ వద్ద మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డి,లను పోలీసులు అడ్డుకుని మహిళలు అని కూడ చూడకుండా అవమానించడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి పలువురు కౌన్సిలర్లు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. మహిళలకు జరిగిన అవమానానికి నిరసనగా ప్ల కార్డులలో నిరసన తెలిపారు. అదేవిధంగా మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ పార్టీ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# నిర్సబ్ తండాలో ఓటర్ల సవరణ కార్యక్రమం

**చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం చంద్రశేఖర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 08 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని నిర్సబ్ తండా గ్రామ పంచాయతీలో ఎస్ఐఆర్ ఫేజ్--2 ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా నోటీసులు ఓటర్లకు అందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు ఏఈఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి ఎదుట హాజరై,తమ ఓటు హక్కు తొలగిపోకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు ఓటర్లకు అవసరమైన పత్రాల సమర్పణపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ,నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా సంబంధిత రెండు గుర్తింపు లేదా అర్హత పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు.ఓటు మన హక్కు అని,దాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సిములు,రమేష్,నిర్సబ్ తండా సర్పంచ్ నారాయణ,ఉప సర్పంచ్ చింగు,దాసు,బాలరాజు,బొక్క చెన్నయ్య,శేరి శ్రీనివాసులు,లక్ష్మి,సత్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా జోతిరవ్ పూలే గురుకుల హాస్టల్ ప్రిన్సిపాల్ నరేష్ ని సస్పెండ్ చేసి,కఠినంగా శిక్షించాలి.

## యాలాల పోలీస్ స్టేషన్ ముందు బీసీ సంఘం,కెవిపిఎస్, ప్రజాసంఘాల డిమాండ్

**యాలాల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** ఈ సందర్భంగా బీసి సంఘం తాండూర్ నియోజకవర్గం కన్వీనర్ రాజకుమార్,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ నిర్వాకంపై స్థానికంగా తీవ్ర నిరసన జ్వాలలు,వ్యక్తమవుతున్నాయి.పాఠశాలకు వచ్చిన ఒక విద్యార్థి తల్లి పట్ల ప్రిన్సిపాల్ అసభ్యకరంగా ప్రవర్తించడం పట్ల బీసీ సంఘం,కేవీపీస్ ప్రజా సంఘాలు మరియు బాధితురాలి బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు:**



ప్రిన్సిపాల్ నరేష్ వేధింపులు మరియు అసభ్య ప్రవర్తనపై బాధితురాలు యాలాల పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.విద్యాబుద్ధులు నేర్పించాల్సిన స్థానంలో ఉండి మహిళల పట్ల నీచంగా ప్రవర్తించిన సదరు ప్రిన్సిపాల్‌పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు. తక్షణమే ప్రిన్సిపల్ నరేష్ ని వెంటనే అరెస్ట్ చేయక పోతే బీసీ సంఘం,కేవీపీస్ ప్రజాసంఘాల నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు గురుకుల పాఠశాల ముట్టడిస్తాం అని బాధ్యుడైన ప్రిన్సిపాల్‌ను వెంటనే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది ప్రభుత్వ విద్యా సంస్థల్లో మహిళలకు,విద్యార్థుల తల్లిదండ్రులకు రక్షణ లేకపోవడం శోచనీయం. ప్రిన్సిపాల్ హోదాలో ఉండి ఇలాంటి అరాచకాలకు పాల్పడిన నరేష్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలి. ఉన్నతాధికారులు స్పందించి ఆయనపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తాం” అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్,బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్,యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ చారి,బషీరాబాద్ బిసి సంఘం నరేంద్ర,కేవీపీస్,బీసి సంఘం నాయకులు,పిట్ల నర్సింలు,బాలరాజ్,అశోక్, పకిరప్ప,మధు,అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ కాలేజీల భూముల పై కాంగ్రెస్ సర్కారు కన్ను

- ‘శక్తి’ పేరుతో పాలిటెక్నిక్ కాలేజీలను పీపీపీ విధానం లో ప్రైవేటీకరించే కుట్రను అడ్డుకుంటాం
- 54 పాలిటెక్నిక్ కాలేజీలను కార్మిక శాఖలో విలీనం చేయడం విద్యార్థులకు తీవ్ర నష్టం
- పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశ అవకాశాన్ని దూరం చేయొద్దు
- విద్యార్థులను కేవలం స్కిల్డ్ లేబర్‌గా చూడటం అన్యాయం ఏనుగు సుదర్శన్ రెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో ని పాలిటెక్నిక్ కాలేజీలను ‘శక్తి’ పేరుతో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానం లో ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మేడ్చల్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు బండారి పవన్ రెడ్డి,జిల్లా నాయకులు రామన్న శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్‌లతో



కలిసి ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భం గా కాలేజీ పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ‘శక్తి’ అంశం పై వారు పరిశీలించారు. ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో ముఖ్యమంత్రి తన అధీనం లోని శాఖల పనితీరును పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగ పడాల్సిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, అక్రమంగా డబ్బులు దండుకునే విధానాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో ఉన్న 54 పాలిటెక్నిక్ కాలేజీల భూములపై ప్రభుత్వం కన్నేసిందని ఆయన ఆరోపించారు. సాంకేతిక విద్యా శాఖ పరిధిలో కొనసాగాల్సిన పాలిటెక్నిక్ కాలేజీలను ‘శక్తి’ పేరుతో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానం లో ప్రైవేటీకరించే ప్రయత్నాలను బీజేపీ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ కాలేజీలను ఇతర శాఖల్లో విలీనం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు,ముఖ్యంగా పాలిటెక్నిక్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు బీటెక్ రెండో సంవత్సరంలో నేరుగా చేరే అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఉన్నత విద్యా వ్యవస్థ నుంచి కార్మిక శాఖ పరిధిలోకి విలీనం చేయడం ద్వారా విద్యార్థులను కేవలం ‘స్కిల్డ్ లేబర్’గా ప్రభుత్వం చూస్తున్నట్టు గా ఉందని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని, వారి బాధ వర్ణనాతీతమని ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కాలేజీలను బలోపేతం చేసి, సాంకేతిక విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు కోసం బీజేపీ నిరంతరం పోరాడు తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, వంశీధర్ రెడ్డి, రాఘవ రెడ్డి, ఎల్లంపేట మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కంచుకట్ల మహేష్, మేడ్చల్ డివిజన్ కార్యదర్శి బండి విష్ణు మూర్తి గౌడ్, శ్రీపాల్ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ గాయిత్రి హిల్స్‌లో అక్రమ షెడ్‌పై సెటిలర్స్ ఫోరం కన్నెర్ర

- అనుమతుల్లేని నిర్మాణాలపై ఫైర్.
- ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి-కత్తి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట
- అనుమతుల్లేకుండా షెడ్ల నిర్మాణాలు.బోడుప్పల్‌లో సెటిలర్స్ ఫోరం గర్జన బోడుప్పల్‌లో షెడ్ల దందా టౌన్ ప్లానింగ్ పై సెటిలర్స్ ఫోరం ఫైర్ 24 గంటల్లో పూర్తిగా తొలగించాలి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కత్తి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఫోరం డిమాండ్,
- అక్రమ షెడ్లు కడుతున్నా. అధికారులు చూస్తున్నారా? బోడుప్పల్‌లో సెటిలర్స్ ఫోరం ఆగ్రహం
- అనుమతుల్లేని నిర్మాణాలపై సమరం. గాయిత్రి హిల్స్‌లో సెటిలర్స్ ఫోరం తనిఖీ..చర్యలు తీసుకోకపోతే ఉద్యమమే!
- గాయిత్రి హిల్స్‌లో అనుమతిలేని షెడ్.. క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన ఫోరం
- అక్రమ నిర్మాణాలకు ఎవరి అండ? ఉన్నతాధికారులు తేల్చాలి
- అక్రమ షెడ్లపై కన్నెర్ర.. చర్యలు లేకుంటే ఆందోళన ఉధృతం
- అనుమతులు లేకున్నా నిర్మాణాలా? బోడుప్పల్ అధికారులకు సెటిలర్స్ ఫోరం ప్రశ్న.

**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా సాగుతున్న షెడ్లు, ఇతర నిర్మాణాల పై బోడుప్పల్ సెటిలర్స్ ఫోరం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నా సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బోడుప్పల్ సెట్లర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఫోరం చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కత్తి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు గాయిత్రి హిల్స్‌లోని అనుమతి లేని షెడ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉన్నప్పటికీ కొందరు నిబంధనలను పట్టించుకోకుండా షెడ్లు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు.“టౌన్‌ప్లానింగ్‌పై మండిపాటు”



నిర్మాణ దశలోనే అక్రమాలను గుర్తించి అడ్డుకోవాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఫోరం ప్రతినిధులు మండిపడ్డారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు లేకపోవడం అధికారుల పనితీరుపై అనుమానాలకు తావిస్తోందన్నారు. అక్రమ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నాయో ఉన్నతాధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు.

**“ప్రభుత్వ ఆదాయానికి గండి”**

అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగితే ప్రభుత్వానికి రావాల్సిన రుసుములు, పన్నుల ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. నిబంధనలు పాటించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు.బోడుప్పల్ పరిధిలోని అనుమతిలేని షెడ్లు,నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

**“చర్యలు లేకుంటే ఉద్యమం ఉద్ధృతం”**

అనుమతిలేని షెడ్లపై అధికారులు తక్షణమే చర్యలు



తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని సెటిలర్స్ ఫోరం ప్రతినిధులు హెచ్చరించారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బోడుప్పల్‌లోని అనుమతిలేని నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర లింగారెడ్డి, కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, సలహాదారు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**తాండూరు సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :–** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను తాండూర్ కాంగ్రెస్ నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించడం బాధాకరమని చెప్పారు. ఎమ్మెల్సీ తాత మధును శాసనమండలి నుండి వెంటనే బర్తరాఫ్ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలూరు కాంగ్రెస్ నాయకులు సర్పంచులు తదితరులు ఉన్నారు.

# అసంఘటిత రంగ కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**యాలాల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కార్డు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు లను ఉచితంగా అందిస్తుందని జిల్లా బిజెపి అధ్యక్షులు రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలోని బాలాజీ రైస్ మిల్ లో కార్మికులందరికీ ఉచితంగా లేబర్ కార్డ్స్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్ ను వికారాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర గుప్తా, తెలంగాణ రాష్ట్ర నేషనల్ ఎడ్యుకేషనల్ లేబర్ డిపార్ట్మెంట్ అధికారి సిఓ మహేశ్వర్, జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ శ్రామిక మిత్ర సునీత, అగ్గనూరు సర్పంచ్ పినమోని మంజుల, నారాయణపూర్ సర్పంచ్ నాగమణి లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలోని అసంఘటిత రంగ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు మరియు సామాన్యుల సామాజిక, ఆరోగ్య సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రెండు విప్లవాత్మక ఆయుధాలన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ పథకం కింద అర్హులైన ప్రతి కార్మిక కుటుంబానికి సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు ఉచిత నగదు రహిత (ఝుంప్షశ్రీవంం) వైద్య చికిత్స లభిస్తుందన్నారు. లేబర్ కార్డ్ / ఇ-శ్రమ్ కార్డ్ అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర డేటాను సేకరించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా చేర్చడానికి ఈ కార్డును అందిస్తున్నారన్నారు.

# పీపుల్స్ డిగ్రీ కళాశాలలో మాణిక్ రావు వర్ధంతి వేడుకలు

ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్



**తాండూరు సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి:–** తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో మాజీ మంత్రి దివంగత నేత మాణిక్ రావు మహారాజ్ పదవ వర్ధంతి వేడుకలు ఆయన కుమారుడు తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులలో సర్ నియోజకవర్గం కన్వీనర్ కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మహారాజు మాట్లాడుతూ తన తండ్రి తాండూర్ నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. అదేవిధంగా ఎన్నో తరాలకు గుర్తుండిపోయే విధంగా పీపుల్స్ డిగ్రీ కళాశాలను స్థాపించి ఎంతో మంది విద్యార్థులను తయారు చేసే విధంగా రూపకల్పన చేసిన మహనీయుడు అని చెప్పారు. ఆయన ఆశయాన్ని నెరవేర్చడం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం అభిమానులు నాయకుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు, పూర్వ విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# బిఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేక ద్రోహి

**స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుని సస్పెండ్ చేయాలి**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి**

**స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనిత వ్యాఖ్యలకు నిరసిస్తూ శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**శంషాబాద్ లోని జాతీయ రహదారిపై మాజీ సిఎం కేసిఆర్, ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మల దగ్ధం**

**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేక ద్రోహి అని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి అన్నారు.
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు చిలకమర్రి మహేందర్, కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జాతీయ రహదారిపై చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ తాత మధు లకు సంబంధించిన దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగబద్ధంగా చేపట్టిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. అంతే కాకుండా స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మదును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలన్నారు. ఒక దళిత నాయకుడు స్పీకర్ పదవిలో ఉంటే జీర్ణించుకోలేక టిఆర్ఎస్ నాయకులు ఇష్టం ఉన్నట్లు అసత్య పదజాలాలతో దూషించడం ఎంతవరకు సమంజసమన్నారు. మొదటి నుంచి కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చేస్తూనే ఉన్నారన్నారు. ఇప్పటికి బిఆర్ఎస్ నాయకులను ఉసగొలిపి ఇలాంటి వ్యాఖ్యలు చేయించడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులమతాలను సమాన దృష్టిలో చూస్తూ రాజ్యాంగబద్ధమైన పదవులలో నిర్మించడం జరిగిందన్నారు. ఇలాంటి సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పును ఒప్పుకొని ఎమ్మెల్సీ మధుర సస్పెండ్ చేసి బహిరంగ క్షమాపణ చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెల్లపల్లి నరేందర్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, సర్పంచులు ఫోరం శంషాబాద్ మండలం అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, నాయకులు శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్, రవినాయక్, ఆంజనేయులు, ప్రభాకర్ గౌడ్, శేకేర్ యాదవ్,లింగం, గోపాల్ నాయక్, సతీష్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, గొరిగే పృధ్వి గౌడ్,మైలవరం సులోచన, ధనుంజయ్, ఇంద్రాపాల్ రెడ్డి,ప్రవీణ్, మహేందర్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ యాదవ్, భాషా భాయ్, ప్రభాకర్ యాదవ్, ఉమామహేష్, ఫకృద్దీన్, ప్రభాకర్,సాయి ముదిరాజ్, పాల్సన్, నజీర్ భాయ్, మీట్టు, టీ అశోక్, ఫక్రుద్దీన్, మహేష్ గౌడ్, చందు యాదవ్, ఇమ్రాన్, కిరణ్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులతో కమిషనర్ సమన్వయ సమావేశం

**భక్తుల భద్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం**





**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా ప్రశాంతంగా సజావుగా పర్యావరణ హితంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో కమిషనర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి,ఐఏఎస్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (పారిశుద్ధ్యం) సి.ఎన్. రఘు ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ బి.ఎల్. శ్రీనివాస్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్ల పురోగతిని సమీక్షించడంతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వివిధ అంశాలు, అవసరాలపై సమావేశంలో చర్చించారు.
గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో అవసరమైన క్రేన్లు, అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లు మరియు తగిన సంఖ్యలో సిబ్బందిని ముందుగానే అందుబాటులో ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే స్పందించేలా సంబంధిత విభాగాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, ప్రజల రాకపోకలు మరియు క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులు, పాండ్ల వద్ద క్లీనింగ్, డీసిల్టింగ్ పారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన చోట స్వచ్ఛమైన నీటిని నింపే చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లను సక్రమంగా నిర్వహించడంతో పాటు తగిన లైటింగ్,భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం లో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో వినియోగించిన పూలు,ఇతర సేంద్రియ సమర్పణ లను ప్రత్యేకంగా సేకరించి, వాటిని సహజ ఎరువుగా మార్చేందుకు తగిన విధానంలో వినియోగించాలని సూచించారు. నిమజ్జనం అనంతరం ఉత్పత్తయ్యే వ్యర్థాలను సక్రమంగా సేకరించి, తరలించి, నిమజ్జన ప్రాంతాలు పరిసరాలను వెంటనే పరిశుభ్రం గా తీర్చిదిద్దాలని సంబంధిత పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రస్తావించిన సమస్యలు, అవసరాలపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి పరిష్కరించాలని, చివరి నిమిషం వరకు పనులు పెండింగ్‌లో ఉంచకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం ఇతర సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయం తో పనిచేస్తూ నిమజ్జన ప్రక్రియలో ఎక్కడా అంతరాయం కలగకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.భక్తుల భద్రత, పరిశుభ్రమైన నిమజ్జన ప్రాంతాలు, జలవనరుల పరిరక్షణ పర్యావరణ బాధ్యత ప్రధాన లక్ష్యాలుగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించలేని రేవంత్ సర్కార్ వెంటనే గద్దె దిగాలి

**కుత్బుల్లాపూర్ మహిళా నాయకురాల్ల డిమాండ్.**

**అసెంబ్లీ సభను కౌరవ సభగా మార్చి దుశ్శాసన పర్వానికి పాల్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో మహిళలే బుద్ధి చెబుతారుబి**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం అసెంబ్లీకి వస్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ప్రభుత్వం, పోలీసులు ప్రవర్తించిన తీరును నిరసిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మహిళా నాయకురాలు, కార్యకర్తలు చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పద్ధ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు విలువనిస్తున్నామని చెప్పే రేవంత్ రెడ్డి నిన్న ఉదయం అసెంబ్లీ గేటు వద్ద మహిళ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరును చూస్తేనే మహిళలకు ఇచ్చే గౌరవం ఏంటో అర్థమవుతుంది. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై కనీసం సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించకపోవడం మహిళలను కించపరచడమేనన్నారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రశ్నిస్తారనే భయంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సభకు రానివద్దనే దురుద్దేశంతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై ప్రభుత్వం దాడులకు పాల్పడింది.అసెంబ్లీ సభను కౌరవ సభగా మార్చి దుశ్శాసన పర్వానికి తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెబుతారు. ప్రజాప్రతినిధుల చీర లాగడం, జుట్టు పార్టీ లాగడం, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడులకు పాల్పడేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించడం చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యంలో రాజ్యాంగానికి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తా ఉన్నారు. నిరంకుశ ధోరణితో, కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మహిళా విభాగం అధ్యక్షురాలు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విత్తన గణేశుడితో పర్యావరణ పరిరక్షణ

**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విత్తన గణేశుడి ప్రతిమ అందజేసిన పృథ్వీరాజ్**



**చేవెళ్ల, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** వినాయక చవితిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హరితసేన కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పృథ్వీరాజ్ మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విత్తన గణేశుడి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వినాయక చవితి సందర్భంగా కాలుష్యానికి దూరంగా ఉండే మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని సూచించారు. గణేశుడి నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నీటి వనరులు కలుషితం కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విత్తన గణేశుడి ప్రతిమలతో భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్న గ్రీన్ ఇండియా హరితసేన వ్యవస్థాపకులు సంతోష్‌రావు, కో-ఫౌండర్ రాఘవేందర్ యాదవ్, గర్రెపల్లి సతీష్ తదితరులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# ఐసీఐసీఐ లైఫ్ పార్ట్‌నర్ స్టాక్ 2.0 ఆవిష్కరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** అడ్వైజర్లు, డిస్ట్రిబ్యూషన్ భాగస్వాముల డిజిటల్ సామర్థ్యాలను పెంపొందించేలా ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 'ఐసీఐసీఐ లైఫ్ పార్ట్‌నర్ స్టాక్ 2.0'ను ఆవిష్కరించినట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమీష్ బ్యాంకర్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏఐ ఆధారిత ఈ కోట్, లివ టూల్స్‌తో ప్రోడక్ట్ సిఫార్సులు, వ్యక్తిగతీకరించిన కొటేషన్లు అందించడంతో పాటు భాగస్వామి వ్యవస్థలతో అనుసంధానతను మెరుగు పరిచిందని తెలిపారు. యూఐడిఏఐ, సికెవైసి, వాహన్, జిఎస్టిఎన్, ఇపిఎఫ్ఓ, సిఎఎస్, పెర్ఫియోస్ వంటి డేటాబేస్‌ల అనుసంధానంతో అప్లికేషన్‌లో 70 శాతం వరకు ప్రీ-ఫిల్ చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. 200కు పైగా పార్ట్‌నర్-సిస్టమ్ ఇంటిగ్రేషన్స్, 99 శాతం డిజిటల్ బిజినెస్ అప్లికేషన్లతో కంపెనీ డిజిటల్ సామర్థ్యాలను విస్తరించిందని పేర్కొన్నారు. భాగస్వాముల రోజువారీ కార్యకలాపాలను సరళతరం చేసి కస్టమర్ సేవలను మరింత వేగవంతం చేయడమే లక్ష్యమని అన్నారు. 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ 99.3 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియోను సాధించిందని తెలిపారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో బీసీ ఫెడరేషన్‌ను బలోపేతం చేస్తాం: కలకొండ శ్రీనివాస చారి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 8 (ప్రజాజ్యోతి):** బీసీ వర్గాల హక్కులు, సంక్షేమం, సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని బీసీ ఫెడరేషన్ మహేశ్వరం నియోజకవర్గ నూతన అధ్యక్షుడు కలకొండ శ్రీనివాస చారి అన్నారు. కోటిలోని బీసీ సాధికారిక భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయనకు మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ.. బీసీ ఫెడరేషన్ కేవలం ఒక సంఘంగా కాకుండా బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా పనిచేస్తుందని తెలిపారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో బీసీలకు సముచిత అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. బీసీల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని వివిధ బీసీ కుల సంఘాలను సమన్వయం చేసి, ప్రతి వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస చారి తెలిపారు. యువతకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తామని చెప్పారు. బీసీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అవసరమైన సందర్భాల్లో ప్రజల తరఫున సంబంధిత అధికారులను కలిసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఐక్యతతోనే బీసీల అభివృద్ధి బీసీ వర్గాల మధ్య ఐక్యత మరింత బలోపేతం కావాలని, కులాల మధ్య సమన్వయంతో ముందుకు సాగితేనే హక్కులను సాధించుకోవడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనతో కలిసి పనిచేసే ప్రతి ఒక్కరి సహకారంతో మహేశ్వరం నియోజకవర్గంలో బీసీ ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేస్తానని శ్రీనివాస చారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్రోజు రవీంద్ర చారి, పసునూరి బిక్షపతి చారి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలకొండ శ్రీనివాస చారి, పతనబోయిన సురేందర్‌లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లా సుధీర్‌రెడ్డికి సీపీఐ నేతల నివాళి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 8 లి(ప్రజా జ్యోతి):** సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి కుమారుడు పల్లా సుధీర్‌రెడ్డి మృతికి సీపీఐ నాయకులు సంతాపం తెలిపారు. సుధీర్‌రెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, అంజయ్య నాయక్, నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్యచారి తదితరులు సుధీర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు. సుధీర్‌రెడ్డి మృతి పార్టీ కుటుంబానికి, పల్లా నరసింహారెడ్డి కుటుంబానికి తీరని లోటని వారు పేర్కొన్నారు.

# వెయ్యి రోజులు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం

**రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం**
**కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓటు వేస్తే నట్టేట మునిగినట్లే**
**బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**
**వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ గండిపేట్ ఖానాపూర్ లో బిఆర్ఎస్ భారీ ర్యాలీ**
**పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** వెయ్యి రోజులు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం అని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పరిపాలనను ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఖానాపూర్ లో చేపట్టిన భారీ ర్యాలీకి బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పాల్గొని ఖానాపూర్ నుంచి గండిపేట వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క ఆమెను కూడా నెరవేర్చకుండా ప్రజలను నిండా ముంచిందన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో కాలయాపన చేస్తూ, 420 పాములు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలన మీద ప్రజలకు పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చిందన్నారు రేవంత్ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని అసెంబ్లీలో నిలదీసే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకం ప్రకారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం జరిగిందన్నారు మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా పోలీసుల చేత అడ్డుకోవడం దాడి చేయించడం సిగ్గుచేటు అన్నారు. మహిళా శాసన సభ్యులను అసెంబ్లీ సాక్షిగా అవమానించడం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కిందన్నారు. వీరారెడ్డి కుటుంబం భయపెట్టే రకం కానీ భయపడే రకం కాదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కి అసెంబ్లీలో మాట్లాడకుండా చేసిన రేవంత్ రెడ్డికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారన్నారు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయం అన్నారు.
ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్. నిజాముద్దీన్, రవి యాదవ్ పెద్దపులి కిషన్, గణేష్ ముదిరాజ్, గణేష్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్,మాజీ ఎంపిటిసి వెంకటేష్, చిరంజీవి, లక్ష్మి జై, నిజాముద్దీన్, విట్టల్ రెడ్డి, రాజు ,క్రాంతి యాదవ్, అనిసా బేగం, అరుణ, శ్రీదేవి, భూదేవి, ఈశ్వరి, కార్తీక్, వంశీ, అభిలాష్, ప్రకాష్, మహేందర్, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ ఆందోళన..

**అంబేద్కర్ కు వినతి పత్రం అందించిన నాయకులు..**
**శంకర్‌పల్లిలో ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దహనం..**
**భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల..**





**శంకర్ పల్లి: సెప్టెంబర్ 08(** శంకర్ పల్లి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ శంకర్పల్లి మండల మున్సిపల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శంకర్‌పల్లి పట్టణంలో మండల కార్యాలయం, ప్రధాన చౌరస్తాల వద్ద బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవును బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించే తీరు బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. సబితా ఇంద్రారెడ్డిపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న పోలీసుల వ్యవహారశైలిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా వారం రోజులుగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చివరి రోజు శంకర్ పల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, మున్సిపల్ అధ్యక్షుడు బద్దం శశిధర్‌రెడ్డి, న్యాయవాది ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి, శేరిగూడ సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, కొండకల్ సర్పంచ్ శేఖర్, మాజీ సర్పంచ్లు బి. శ్రీధర్, దోసాడ నరసింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్, నాయకులు మహేందర్ రెడ్డి, సుధాకర్, విజయ్ కుమార్, సయ్యద్ ఫయుం, శ్రీకాంత్ రెడ్డి, మన్నె లింగం ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీల మాయాజాలంతో కాంగ్రెస్ పాలన!

**6 గ్యారెంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?**
**ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు**
**వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలకు దిక్కేది? -- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నా 6 గ్యారెంటీలు, 420 హామీలు, వివిధ డిక్లరేషన్లలో ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు.తుర్కయంజాల్ డివిజన్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా సీఎం రేవంత్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### నిరుద్యోగులకు హామీలే.. ఉద్యోగాలేవీ?

నిరుద్యోగ యువతకు స్కూటీలు, నిరుద్యోగ భృతి కింద రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు, రూ.6 వేల వరకు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయడంలో విఫలమైందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు.

### రైతు భరోసాపై మాట తప్పారు

రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలకే పరిమితం చేశారని అన్నారు. రైతు బీమా రెన్యూవల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లకు గతంలో అందించిన సబ్సిడీలను నిలిపివేయడం వల్ల అన్నదాతలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు.

### అసెంబ్లీకి సీఎం ఎందుకు రావడం లేదు?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తుందనే అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా సరైన అవకాశం లేకుండా పోయిందని అన్నారు.ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతో చివరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించాల్సిన దుస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### హామీల అమలుపై ప్రజల్లోకి బీఆర్ఎస్



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ నెల 2వ తేదీ నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వివిధ నిరసన, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా తుర్కయంజాల్‌లోని సాగర్ జాతీయ రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, అన్ని వర్గాలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.
రిబ్బన్ కటింగ్ లకే పరిమితమైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శంకుస్థాపనలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రిబ్బన్లు కట్ చేస్తూ ప్రారంభోత్సవ పనులకు పరిమితమయ్యారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పేరు ప్రక్కన ఆయన కుటుంబ సభ్యుల పేరు పెట్టుకోవడం పెద్ద ఆపచారమన్నారు. అభివృద్ధి పనులు జరగాలంటే ఏం ఆర్ ఆర్ టాక్స్ లు వసూలు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గం అభివృద్ధి గాలికొదిలేసి ఆయన అభివృద్ధి కోసం ఢిల్లీ బాట పట్టారని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మారెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, కందాల బిందు రంగారెడ్డి, తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, ఇంజాపూర్ మాజీ కౌన్సిలర్ గౌతమ్ రెడ్డి, కాకుమాను చెన్నయ్య, కళ్యాణ్ నాయక్, మోహన్ గుప్తా, సంపదీశ్వర్‌రెడ్డి, కొండ్రు శ్రీనివాస్, గుండ్ల రాజిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు -- 420 హామీలు అమలు చేయాలి

**అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం**





**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** నాచారం, మల్లాపూర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఈరోజు ఉదయం 5 గంటల నుంచే పోలీసులు వారి ఇళ్ల నుంచి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఆదేశాల మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, టేకులపల్లి రామచందర్, వేముల మారయ్య, వాసు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమణారెడ్డి, జబ్బార్, విజయ్ భాస్కర్, కార్డు శ్రీను, శాతం రమేష్, మల్లేష్, వీరు నాయక్, సురేందర్, యూసుఫ్, బోళ్ళ నరసింహ జంగం నర్సింగ్, ఒంగోలు శివ, ఈశ్వర్, వాసు, మల్లికార్జున్ గౌడ్ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్ రామకృష్ణ పాండు నాయక్ బాలరాజ్ ఆటో అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాటు కబ్జాకు యాత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్లాటు యజమానులు శ్రీశైలం, వెంకటేష్ చారి, కృష్ణ**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** ప్లాట్ ను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్లాటు యజమానులు శ్రీశైలం, వెంకటేష్ చారి, చారి కృష్ణ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామం పరిధిలోని మధుపాల వెంచర్ లోని సర్వేనెంబర్ 103 నుండి 108 సర్వేనెంబర్ లో ఉన్న 2003 గజాల ప్లాటును ప్లాటు యజమాని వద్ద గత నెల రోజుల క్రితం మల్కారం గ్రామానికి చెందిన శ్రీశైలం, వెంకటేష్ చారి, కృష్ణ ముగ్గురు కొనుగోలు చేశారు. అయితే ప్లాట్ ను చదును చేసేందుకు వెళితే ప్లాటు పక్కకే ఉన్న భూ యజమానులు కొత్త సునిల్ కుమార్ రెడ్డి, కొత్త శ్రీనివాస రెడ్డి, కొత్త గోవర్ధన్ రెడ్డి,సంజీవ రెడ్డి లు నలుగురు తమ ప్లాటును చదును చేయకుండా తమ ప్లాటును కబ్జా చేసేందుకు ప్రయత్నించి తమను బెదిరించారని ప్లాటు కొనుగోలు చేసిన యజమానులు పేర్కొన్నారు. తమకు పెద్దల దండ ఉందని మీరు ఎక్కడికి వెళ్ళినా మమ్మల్ని ఏమి చేయలేరంటో బెదిరిస్తూ ప్లాటును కబ్జా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్లాటు కబ్జాకు యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కౌకూర్‌లో తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు



**అల్వాల్,సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా, అభివృద్ధే లక్ష్యంగా కౌకూర్ ప్రాంతంలో నెలకొన్న తాగునీరు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి (ఐఏఎస్)కు వినతిపత్రం అందజేశారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎండీని కలిసి స్థానిక సమస్యలను వివరించారు.యాప్రాల్ డివిజన్ పరిధిలోని సమాల లక్ష్మీనగర్, మల్లికార్జున నగర్, శ్రీరామ్ నగర్, రెడ్డి బస్తీ, బంగారు మైసమ్మ టెంపుల్ లేన్, గృహతార కాలనీ, కట్ట మైసమ్మ తదితర ప్రాంతాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మురుగునీటి పైప్‌లైన్ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కోరారు. అలాగే ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తుడిమెళ్ల మల్లిఖార్జున్ ఎండీ అశోక్ రెడ్డి (ఐఏఎస్) దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సంబంధిత పెండింగ్ ఫైల్‌ను ఈ డి ప్రసన్నకు పంపించి, సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో ప్రజా అవసరాలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కౌకూర్ ప్రాంత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తుడిమెళ్ల మల్లిఖార్జున్ తెలిపారు. కార్యక్రమంలో గోమారం అంజిరెడ్డి, ధర్మారావు, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**అల్వాల్ , సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి )** అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందిన పెయింటర్లు పోతులూరి ప్రభాకర్ (38), ఏ. సత్యనారాయణ కుటుంబాలను అల్వాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ తోట దశమంత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి అంత్యక్రియల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. పోతులూరి ప్రభాకర్‌కు భార్యతో పాటు నలుగురు కుమార్తెలు, ఏ. సత్యనారాయణకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరి ఆకస్మిక మృతితో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా తోట దశమంత్ రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి


శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులు

ఆలయంలో ప్రత్యేక పూజలు స్వామివారికి అభిషేకం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాల్లగూడ లోని శ్రీ వెండికొండ సిద్ధేశ్వర సిద్దులగుట్ట స్వామివారి జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి,ఇంత మంచి కార్యాన్ని వారి భుజాలపై వేసుకుని అంగరంగ వైభవంగా జాతర కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులకు పెద్దలకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవంతుని ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సస్యశామలంగా ఉండాలని, ఎలాంటి విపత్తులు సంభవించకుండా ఉండి వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ పాడిపంటలతో జీవితాంతం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ, మండలంలోని ముఖ్య నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు నందీశ్వర్ పంతులు, బతుకు శ్రీనివాస్ యాదవ్ ,జగ్జీవన్ రెడ్డి, కమలమ్మ ,వీరేందర్ రెడ్డి,ధన్పాల్ రెడ్డి ,బండి శ్రీకాంత్ యాదవ్,నర్సింగ్ ముదిరాజ్, హర్షిత్ రెడ్డి, సిద్దు ముదిరాజ్, శివారెడ్డి, గిరి, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా ఆది జాంబవంతుని గుడి స్థలం జోలికొస్తే ఊరుకోము జాతి బిడ్డల పోరాటం



**కుత్బుల్లాపూర్ 8 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట మహా ఆది జాంబవ దేవాలయ భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి రూములు నిర్మిస్తూ అమ్ముకుంటున్నారు గతంలో గుడి కమిటీ సభ్యులు కంప్లైంటు చేయగా గుడి స్థలంలో అక్రమంగా నిర్మించినటువంటి నిర్మాణాన్ని తొలగించడం జరిగింది మళ్లీ అదే చోట అదే కబ్జాదారులు రాత్రికి రాత్రి మళ్ళీ నిర్మాణాన్ని చేపట్టారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని మహా ఆది జాంబవ దేవాలయ కమిటీ సభ్యులు సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 348 /1 లో అక్రమంగా కబ్జాలకు పాల్పడుతున్న వారిపై ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కబ్జాలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎర్ర, యాకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల భాస్కర్, ఉపాధ్యక్షులు వల్లూరి బాబు, జాయింట్ సెక్రెటరీ సోమారపు రాజు, కచ్చి గళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు

# కీర్తిరెడ్డి “ఆత్మీయ” పరామర్శ

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రౌడీ రాజకీయాలకు తెరలేపింది

ప్రత్యర్థి పార్టీ నేతల ఇళ్లపై భౌతిక దాడులు దుర్మార్గం

ఇలాంటి దాడులకు మూల్యం చెల్లించక తప్పదు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీర్తిరెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రౌడీ రాజకీయాలకు తెరలేపిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీర్తిరెడ్డి ఆరోపించారు. ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని ఆమె మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారి మాతృమూర్తి నాగం శ్రీదేవి గారిని కీర్తిరెడ్డి ఆత్మీయంగా పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వర్షిత్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఇటీవల నల్గొండలో నాగం వర్షిత్ రెడ్డి గారి ఇంటిపై కాంగ్రెస్‌కు చెందిన వ్యక్తులు చేసిన దాడిలో నాగం శ్రీదేవి తీవ్ర అస్వస్థతకు గురయ్యారని కీర్తిరెడ్డి తెలిపారు. ఆస్పత్రి నుంచి నిన్న డిశ్చార్జ్ అయిన శ్రీదేవి ప్రస్తుతం ఇంట్లో కోలుకుంటున్నారని పేర్కొన్నారు. మూల్యం చెల్లించక తప్పదుప్రత్యర్థి పార్టీ నాయకుల ఇళ్లపై దాడులు చేయడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కీర్తిరెడ్డి మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇలాంటి దాడులకు పాల్పడుతున్న వారు భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నాగం శ్రీదేవి గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కీర్తిరెడ్డి ఆకాంక్షించారు.

# చింతల్ ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా: కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్: చింతల్ ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధుల మంజూరు కోసం ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు మంగళవారం చింతల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు షాపూర్ నగర్‌లోని శ్రీశైలం గౌడ్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన సమస్యలను వివరించారు. భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు, నిధుల మంజూరు కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, తక్షణమే సంబంధిత రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు, నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్సి ప్రకాష్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షులు వస శ్రీనివాస్ గుప్త, చింతల్ అధ్యక్షులు విజయ్ కుమార్ గుప్త, సంఘం సభ్యులు ప్రభు రాజు గుప్త, కృష్ణమూర్తి గుప్త, రాజు గుప్తా, వీరేందర్ గుప్త, మురళి, శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్, సత్యప్రసాద్, నారాయణ, నల్ల రాజయ్య, బద్దయ్య, సంధ్య, శ్రావణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డులో కేటీఆర్ హరీష్ రావు దిష్టిబొమ్మల దహనం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకిటి ఆగం రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** ఉప్పల్ లో కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహనం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావులకు వ్యతిరేకంగా ఉప్పల్‌లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన హోరెత్తించారు. ఇందులో భాగంగా బీరప్పగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ అకిటి ఆగం రెడ్డి ఇరువురు నేతల దిష్టిబొమ్మ లను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభలో శాసనసభాపతి పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించడమేకాక, తోటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రెచ్చగొట్టేలా వ్యవహరించిన కేటీఆర్, హరీష్ రావులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటన కు బాధ్యులైన ఎమ్మెల్సీ తాత మధుతో పాటు ఇతర ప్రమేయం ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కూడా సభా సంప్రదాయాల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు

# అంబేద్కర్సా సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వినతి




**అల్వాల్, సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. మంగళవారం అంబేద్కర్ నగర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు వెంకటాపురంలోని జనార్దన్‌రెడ్డి విగ్రహం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలు, ఆరు గ్యారంటీలు, 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. అయితే ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు, ఎన్నికల హామీలు గుర్తు చేసేలా అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబితా, అనిల్ కిషోర్, అనిల్ కిషోర్ గౌడ్, లడ్డు శ్రీధర్ గౌడ్, శోభన్‌బాబు, ఢిల్లీ పరమేష్, శరణ్‌గిరి, భాస్కర్‌రెడ్డి, మహేష్, నర్ల సురేష్, మోసిన్, విజయ్, వీణ, సరిత, హరితతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రివెంటివ్ మెజర్స్, సాకుతో

బి ఆర్ ఎస్ నాయకుల హౌస్ అరెస్ట్

ధర్నాలు రాస్తా రోకోలకు కాంగ్రెస్ నాయకులకు సహకరిస్తున్న ఉప్పల్ పోలీసులు

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** ప్రివెంటివ్ మెజర్స్ అని హౌస్ అరెస్టుల పేరుతో ఉప్పల్ చిల్కానగర్ బీరప్ప గడ్డ రామంతపూర్ హబ్సిగూడ బి ఆర్ ఎస్ నాయకులను హౌస్ అరెస్టు పేర్లతో ఉప్పల్ పోలీసులు ఉదయం 6 గంటల నుండి పోలీస్ స్టేషన్లో నిర్భందించి ఉప్పల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలు తగలబెడుతుంటే వారికి ఎస్కార్ట్ గాఉండి సహకరిస్తున్న ఉప్పల్ పోలీసులు, ఇదేమని పోలీసులను ప్రశ్నిస్తే ప్రివెంటివ్ మెజర్స్ గా మిమ్మల్ని అరెస్టు చేశామని, దిష్టిబొమ్మ తగలబెట్టిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తానని నమ్మ బలుకుతున్నారు బిఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ పోలీసుల మొండి వైఖరి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తుందని పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తుందని కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కు మిగిలి ఉన్నదని పోలీసులు దాన్ని గమనించి ఎటువంటి పక్షపాతం లేకుండా అందరినీ సమానంగా చూస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా మేము సహకరిస్తామని లేదంటే బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏందో చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వరరావు, మేకల హనుమంతు రెడ్డి, బాబు యాదవ్, బోసాని పవన్ దయాకర్ రెడ్డి నర్సింగ్ రావు, ముస్తాక్, టీఆర్ఎస్వి ప్రశాంత్ గౌడ్, కరిపే సంతోష్, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుండిగల్ పెద్ద చెరువు, బరంపేట పెద్ద చెరువుల పరిశీలన



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ పెద్ద చెరువు మరియు బరంపేట పెద్ద చెరువులను సందర్శించి, గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. నిర్ణీత గడువులోగా అన్ని ఏర్పాట్లను సక్రమంగా పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్రేన్ల ఏర్పాటు, లైటింగ్, బారికేడింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తదితర పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్‌తో పాటు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్, డిప్యూటీ ఇంజనీర్ పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్ కుమార్, ఏ ఎం సి లక్ష్మయ్య మరియు సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎం ఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి : బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ నేత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.49,67,000/- విలువ గల 129 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజులైనా.. హామీలు ఎక్కడ?

**100 రోజుల్లో అమలు చేస్తామన్నారు.. మరిచిపోయారు!**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ ధ్వజం । చేవెళ్లలో భారీ ర్యాలీ । అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతిపత్రం**





**చేవెళ్ల, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):** '100 రోజుల్లో హామీలు అమలు చేస్తాం' అని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బిఆర్ఎస్ నాయకులు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు హామీలను పక్కన పెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం చేవెళ్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి.. హామీల అమలుకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయర్య క్షత్రియ, మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేశమోళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని విమర్శించారు.

**మహిళలను మోసం చేశారు..**

మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం, పెళ్లిళ్లకు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. రైతులకు రైతుభరోసా, పంటలకు బోనస్, సరిపడా యూరియా, 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పి రైతులను కూడా మోసం చేశారని విమర్శించారు. కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

**యువత.. విద్యార్థుల పరిస్థితి ఏంటి?**

అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువతను నిరాశకు గురిచేశారని అన్నారు. విద్యార్థులకు విద్యాభరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన పింఛన్లు ఎక్కడ అని ప్రశ్నించారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేల సాయం హామీ ఏమైందని నిలదీశారు.

**ప్రశ్నిస్తే కేసులా?**

హామీలు అమలు చేయాలని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని నాయకులు సూచించారు. హామీల అమలుపై అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. మహిళా ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**'ప్రజలే బుద్ధి చెబుతారు'**

సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని నాయకులు అన్నారు. హామీలను అమలు చేయడం చేతకాకపోతే కనీసం ప్రజలు ప్రశ్నించినందుకు అణచివేత చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బిఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామా గౌడ్, గోనె కరుణాకర్ రెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ మల్లారెడ్డి, నరహరి రెడ్డి, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, అనంత్ రెడ్డి, తలారి యాదయ్య, బ్యాగరి నర్సింలు, చాకలి కృష్ణ, గోనె మాధవ్ రెడ్డి, తోట శేఖర్, దండు సత్యం, శేరి రాజు, ఊరడి రాంప్రసాద్, భాస్కర్ రెడ్డి, మాధవ రెడ్డి, రామస్వామి, ఉపేందర్, ఎండి ఆసిఫ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రవికుమార్, శ్యామ్ రావు, ఎండి జాహీద్, ప్రవీణ్, కుమార్, రాజు, గడ్డమీది శేఖర్, శంకరయ్య, మహేందర్, సిహెచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ మల్ రెడ్డి, జంగయ్య, ఎల్లేష్, సాయినాథ్, గన్ను, బాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత యూనిఫారం దుస్తుల పంపిణీ

**సర్పచ్ పాలమాకుల మల్లయ్య**



**షాబాద్ సెప్టెంబర్ 08 ( ప్రజాజ్యోతి )**నాగర్‌కుంట మండల పరిధిలోని నాగర్‌కుంట ఎంపీయూపీఎస్ (వీూఖూా) పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య మంగళవారం తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**నేటి బాలలే రేపటి పౌరులు**

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నిరంతరం ప్రోత్సహిస్తూ, విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడిక అలవర్చేలా అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు. పిల్లల ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.

**పిల్లలపై తల్లిదండ్రుల బాధ్యత**

పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమయపాలన వంటి మంచి అలవాట్లను నేర్పాలి. వారి ఆసక్తి, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి. చదువులో మాత్రమే కాకుండా, ఆటలు, కళలు, సామాజిక బాధ్యతల్లోనూ పాల్గొనేలా ప్రోత్సహించాలి.

పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి. ఇతర పిల్లలతో పోల్చకుండా, వారి సామర్థ్యానికి అనుగుణంగా అభివృద్ధి చెందేలా సహకరించాలి. ప్రేమతో పాటు అవసరమైన క్రమశిక్షణను పాటింపజేయాలి. తల్లిదండ్రులు మంచి ఆదర్శంగా నిలిస్తే పిల్లలు కూడా మంచి పౌరులుగా ఎదుగుతారు.

**విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలు**

విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక ఉచిత పథకాలు, సౌకర్యాలను అందిస్తోంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను కల్పిస్తోంది.

అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి సౌకర్యాలు అందిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహిస్తోంది. బాలికల విద్యకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కల్పిస్తోంది.

ఈ పథకాల ద్వారా పేదరికం విద్యకు అడ్డంకిగా మారకుండా, ప్రతి విద్యార్థికి సమాన విద్యావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. శైలజ, ఉపాధ్యాయులు పెద్దోళ్ల గోపాల్, విమల, రామకృష్ణ, శ్రీలత, గ్రామ సెక్రటరీ రబియా బేగం, వీఓ ప్రమీల, మహిళా సంఘ సభ్యులు రాజేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు కేసీఆరే బాధ్యత: వజ్రేష్ యాదవ్

**ఎర్రవల్లి ఫాం హౌస్‌లోనే బీఆర్ఎస్ నేతలకు కథ--స్క్రీన్‌ప్లే**

**క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు**

**బోడుప్పల్‌లో తాత మధు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**





**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే పూర్తి బాధ్యత అని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆరోపించారు. స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, నేతలు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం బోడుప్పల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలకు ఒక రోజు ముందే ఎర్రవల్లి ఫాం హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కథ--స్క్రీన్‌ప్లే సిద్ధం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. అందుకే సభా సమావేశాలకు హాజరుకాకుండా ఉండేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకత్వానికి మొదటి నుంచీ దళితుల పట్ల సరైన గౌరవం లేదని వజ్రేష్ యాదవ్ విమర్శించారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి శాసనసభ స్పీకర్‌గా ఉన్న సభకు హాజరైతే 'అధ్యక్షా' అని సంబోధించాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని అవమానించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా మరింత ఉధృతంగా నిరసనలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహ రెడ్డి,బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొమ్మకు అజయ్, నియోజకవర్గం అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్,బోడుప్పల్, చెంగిచెర్ల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బొమ్మకు కళ్యాణ్ కుమార్, పోగుల దిలీప్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు సుమన్ నాయక్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,నాయకులు నత్తి మైసయ్య,అసర్ల బీరప్ప,గందే విశ్వం లత పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ నాయకుల బైఠాయింపు





**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారితోపాటు కొంతమంది ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం టిఆర్ఎస్ పార్టీ చిలకనగర్ డివిజన్ నుండే సీనియర్ నాయకులు జల్లి మోహన్,పిట్టల నరేష్ కొండల్ రెడ్డి,మాస శేఖర్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలతో పోలీస్ స్టేషన్ ముందు బయటాయించడం జరిగింది

## కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి:

**బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. హౌస్ అరెస్టులో ఉన్న మంద సంజీవరెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తుంటే పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్టులు చేసి నిర్బంధిస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, బీఆర్ఎస్ కార్యాలయాలపై కాంగ్రెస్ నాయకులు రౌడీల మాదిరిగా దాడులకు పాల్పడుతున్నా పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయకుండా వారికి భద్రత కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీకి పోలీసు అధికారులు కొమ్ముకాస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి సంబంధించిన ఆధారాలు, సమాచారం మేడిపల్లి సీఐకి అందజేశామని తెలిపారు. ఘటనల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి పోలీసు అధికారులను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## ఆగి ఉన్న ఫార్చునర్ కార్ ను బైక్ ఢీకొట్టడంతో యువకుని మృతి..

**పటాన్ చెరువు రోడ్డుపై బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా ప్రమాదం..**



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి)** ఆగి ఉన్న ఫార్చునర్ కారును బైక్ ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం పటాన్చెరువు రోడ్డుపై సురేందర్ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా మంగళవారం మధ్యాహ్నం జరిగింది. స్థానిక సీఐ రుద్వీర్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్ పల్లి నివాసి నిశ్వంత్(19) అతని స్నేహితుడు కంటేష్ తో కలిసి బైక్పై సుమారు మధ్యాహ్నం 12 గంటలకు ప్రాంతంలో పటాన్చెరు వైపు వెళుతుండగా సురేందర్ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా ఆగి ఉన్న ఫార్చునర్ కారును ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడ్డారని తెలిపారు. ఇద్దరిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అందులో నిశాంత్ తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం తరలిస్తుండగా మృతి చెందారని చెప్పారు. స్నేహితుడు కంటెస్కు తీవ్ర గాయాలు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అనధికార నిర్మాణాలను సీఎంసీ కూల్చివేత




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**సైబరాబాద్ అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి.నేటి చర్యల్లో 14 అనధికార నిర్మాణాలను గుర్తించగా,14 కూల్చివేతలు చేపట్టారు. 3 నోటీసులు జారీ చేశారు. జోన్‌ల వారీగా కూల్చివేతలు...

శేరిలింగంపల్లి జోన్: 5

కూకట్‌పల్లి జోన్: 4

కుత్బుల్లాపూర్ జోన్: 5

అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ వరకు నిర్దేశిత విధానాల ప్రకారం చర్యలు చేపడుతున్నారు.మూడు జోన్లలో సీఎంసీ బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, గుర్తించిన కేసులపై వర్తించే నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపడుతున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# రేవంత్‌ది ప్రజాపాలన కాదు.. పాపాల భైరవుని పాలన

**తీవ్రస్థాయిలో మండిపడ్డ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** రేవంత్‌ది ప్రజాపాలన కాదు.. పాపాల భైరవుని పాలన అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతుకలను అణచివేసే ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులను ప్రయోగించడం, బయట బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడేనని అన్నారు. "అసెంబ్లీలో ప్రశ్నిస్తే పోలీసుల దౌర్జన్యం.. బయట ప్రజల కోసం పోరాడితే గృహనిర్బంధం.. ఇదేనా రేవంత్‌రెడ్డి చెప్పే ప్రజాపాలన?" అని ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పాలన ప్రజాపాలనలా కాకుండా ప్రజాస్వామ్యాన్ని అణచివేసే 'పాపాల భైరవుని పాలన'ను తలపిస్తోందని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించాల్సిన అంశమని జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం, వారిపైనే పోలీసు బలాన్ని ప్రయోగించడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులను గృహనిర్బంధం చేసినంత మాత్రాన ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. "నేతలను ఇళ్లకే పరిమితం చేయవచ్చు కానీ ప్రజల సమస్యలను, ప్రజల గొంతుకను గృహనిర్బంధం చేయలేరు. పోలీసు బలంతో ప్రజా ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదు" అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు కొనసాగితే రానున్న రోజుల్లో ప్రజలే రేవంత్ సర్కార్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి, రఘుపతి రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, నాయకులు జావీద్ ఖాన్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, శ్యామల శ్రీనివాస్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్‌గౌడ్, జగన్‌రెడ్డి, జిలానీ పాషా, బుల్లెట్ శంకర్, కోటగిరి శ్రీకాంత్, అశోక్, కిరణ్ నాయక్, సాయి శెట్టి, కోల శ్రీనివాస్, పాశం నరేందర్‌రెడ్డి, ప్రవీణ్, ప్రసాద్, వెంకట్, పుల్ల శ్రీనివాస్, జమీర్, శ్రీరాములు, కళ్యాణి, ఇందిరా సరస్వతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నేతల వినతిపత్రం**



**ఉప్పల్,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులను అణచివేస్తున్న తీరును నిరసిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు పసుల ప్రబాకర్ రెడ్డి,డాక్టర్ చారి. మహమ్మద్ జహంగీర్.గణేష్. మేకల శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,దినేష్ యాదమ్మ ఐశ్వర్య భాగ్యరేఖ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రైతులకు రైతు భరోసా, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యాభరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు,వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పెన్షన్ల పెంపు వంటి అనేక హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ప్రజల హక్కుల ను కాపాడేందుకు,ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని వారు స్పష్టం చేశారు.

# రూ.3.45 కోట్లతో బాక్స్ డ్రెయిన్ పనులు

**పనులను పరిశీలించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** బోడుప్పల్ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో రూ. 3.45 కోట్ల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత నాయకులు, కాలనీ సభ్యులతో ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో వర్షపు నీరు నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, 11వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్, మాజీ కార్పొరేటర్ సుమన్ భూక్యా, కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీశైలం యాదవ్, గుర్రాల వెంకటేష్, చిప్పల శ్రీను, అసర్ల బీరప్ప, మైనారిటీ నాయకుడు యాకూబ్, కాలనీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఫైర్ ఎన్వోసీ నుంచి మినహాయించాలి

**ప్రస్తుతం ఉన్న పాఠశాలకు స్వీయ ధ్రువీకరణ తీసుకుంటే సరిపోతుంది**

**ఫైర్ శాఖ డైరెక్టర్ కు విన్నవించిన ట్రస్మా బృందం**





**కుత్బుల్లాపూర్ 8 సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి)** ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాలలకు ఫైర్ ఎన్ఓసి ల నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నానక్ రామ్ గూడ లోని తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ (ఐ ఆర్ డి ఎ ) డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ కి ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఫైర్ ఎన్ ఓ సి పొందడం లో ఎకనామికల్ పాఠశాలల నిర్వహకులు పడుతున్న బాధలు,వాస్తవాలను ఆయన దృష్టికి తీసుకురావడం తీసుకెళ్లారు. నూతన నిబంధనలు రూపకల్పనాలో తమ అభిప్రాయాలను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నడుస్తున్న పాఠశాలలకు కూడా ఫైర్ ఎన్ఓసి ని అడగడం సరికాదని ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. పాఠశాల నిర్వాహకుల వద్ద నుంచి స్వీయ ధ్రువీకరణ తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. డే స్కాలర్ స్కూల్స్ కమర్షియల్ క్యాటగిరిలో పరిగణించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సెట్బాక్ లో రిలాక్సేషన్ ఇవ్వాలని కోరారు. ఎన్ ఓ సి సర్టిఫికేషన్ ఫీజు నామినల్ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలను ఇతర వ్యాపార సముదాయాలు, హోటళ్లు, సినిమా థియేటర్లతో పోల్చి చూడవద్దని వాటికి పాఠశాలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలను ప్రత్యేక కేటగిరి కింద పరిగణించి నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు. ఇందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్షి కె అనిల్ కుమార్,కోశాధికారి కె శ్రీకాంత్ రెడ్డి లు హాజరయ్యారు.

# కేటీఆర్ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి

**ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదు: ముద్దం నర్సింహ యాదవ్**



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే నాయకుడిని అరెస్ట్ చేసినంత మాత్రాన ప్రజా గొంతులు మూగబోవని ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. "ఒక్క కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే ప్రశ్నలు ఆగవు.. వేలాది గొంతులు మరింత బలంగా ప్రశ్నిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. అధికారం ఉందనే అహంకారంతో ప్రతిపక్ష నేతలపై పోలీసు వ్యవస్థను ప్రయోగించడం సరికాదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను, ప్రశ్నలను ఎదుర్కోవాలే తప్ప, అరెస్టులు మరియు నిర్బంధాలతో అణచివేయడం తగదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని, ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ముద్దం నర్సింహ యాదవ్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ విధానాలు ప్రజలకు మధ్య ఒక ద్విముఖ వారధిగా ప్రధాన పాత్ర పోషిస్తోన్న పీఐబీ:

**సిద్ధార్థ్ బోడ్కే, ఏడీజీ, పీఐబీ అహ్మదాబాద్**

**అహ్మదాబాద్‌లోని ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్, సబర్మతి హై స్పీడ్ రైల్ మల్టీమోడల్ హబ్, సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం**




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** గుజరాత్ మీడియా పర్యటనలో ఉన్న హైదరాబాద్ పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలోని 10 మంది సభ్యుల తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం.. మొదటి రోజు అహ్మదాబాద్‌లోని కీలకమైన మౌలిక వసతుల కేంద్రాలు, విద్యా సంస్థలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించింది. గుజరాత్‌లో సమాచార–ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన పొందడానికి పీఐబీ అహ్మదాబాద్ కార్యాలయంలో జరిగిన బ్రీఫింగ్ సెషన్‌తో ఈ బృందం పర్యటనను ప్రారంభించింది. తెలంగాణ మీడియా ప్రతినిధులతో మాట్లాడిన పీఐబీ అహ్మదాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) సిద్ధార్థ్ బోడ్కే ఐఐఎస్.. సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఘనతలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక భాగస్వామిగా మీడియా పోషిస్తున్న పాత్రను ప్రధానంగా చెప్పారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించటమే కాకుండా క్షేత్రస్థాయి నుంచి విలువైన అభిప్రాయాలను ప్రభుత్వానికి తిరిగి చేరవేయడంలో పీఐబీ ఒక కీలకమైన ద్విముఖ వారధిగా (టూ–వే బ్రిడ్జ్) పనిచేస్తుందని సిద్ధార్థ్ బోడ్కే చెప్పారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు గుర్తుగా మహాత్మా గాంధీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన చారిత్రక కొచ్‌రాబ్ ఆశ్రమాన్ని ఈ బృందం సందర్శించింది. ఆశ్రమానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యత, దాని పరిరక్షణ.. ప్రారంభంలో మహాత్మా గాంధీ ఆలోచనలను, జాతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని రూపుదిద్దడంలో అది పోషించిన ప్రాథమిక పాత్ర గురించి మీడియా ప్రతినిధులకు వివరించారు.అనంతరం ఈ బృందం అహ్మదాబాద్‌లోని ఆవాస ప్రణాళిక, డిజైన్ రంగంలో ప్రముఖ కేంద్రమైన సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. సీఈపీటీ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ప్రొఫెసర్ బర్జోర్ మెహతా,సీనియర్ అధ్యాపకులు ప్రొఫెసర్ సాశ్వత్ బందోపాధ్యాయ,ప్రొఫెసర్ శాలిని సిన్హా, ప్రొఫెసర్ శివానంద్ స్వామి,ప్రొఫెసర్ సేజల్ పటేల్‌లతో జర్నలిస్టులు సమావేశమయ్యారు. పట్టణ ప్రణాళిక, రవాణా వ్యవస్థలు, సుస్థిర ఆవాస నిర్వహణ, వాస్తుశిల్ప రంగాల్లో విశ్వవిద్యాలయం బహుళ విభాగ విద్యా బోధన, అత్యాధునిక పరిశోధనలు,ఫలితాల ఆధారిత జోక్యాలపై ఈ చర్చలు దృష్టి సారించాయి. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్) కార్యాలయ సందర్శన, అత్యాధునిక సబర్మతి హై–స్పీడ్ రైల్ మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ను పరిశీలించటంలో మీడియా ప్రతినిధుల మొదటి రోజు పర్యటన ముగిసింది. ముంబయి–అహ్మదాబాద్ హై–స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) ప్రాజెక్ట్‌లో కొనసాగుతున్న పనుల గురించి ప్రతినిధి బృందానికి ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్ ప్రజా సంబంధాల అధికారి అరుణ్ బరోట్‌తో కలిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆదిత్య సింగ్ వివరించారు. వివిధ రవాణా మార్గాల మధ్య ప్రయాణికులు ఎలాంటి అంతరాయం లేకుండా మారేలా రూపొందించిన సబర్మతి మల్టీమోడల్ హబ్‌ను మీడియా బృందం పరిశీలించింది. ఈ సదుపాయం రాబోయే హై–స్పీడ్ రైల్ టర్మినల్‌ను భారతీయ రైల్వే నెట్‌వర్క్, అహ్మదాబాద్ మెట్రో రైల్, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌తో (బీఆర్‌టీఎస్) అనుసంధానిస్తుంది. ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు,విశాలమైన పార్కింగ్ మౌలిక సదుపాయాలు,హరిత భవన ప్రమాణాలు దీని ప్రత్యేకతలు.

# కేసీఆర్‌పై నోరు జారితే ఖబడ్దార్!

**వీర్లపల్లి శంకర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి**

**చేవెళ్ల పీఎస్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు**

**చేవెళ్ల, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని చేవెళ్ల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. కేసీఆర్ చనిపోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ.. ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్థానిక సీఐకి ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష పార్టీ అధినేతపై ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజాప్రతినిధులు హద్దులు దాటి మాట్లాడటం సరికాదని, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై సమగ్రంగా విచారణ జరిపి, చట్టప్రకారం కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. కేసు నమోదు చేసి ఎమ్మెల్యేను వెంటనే అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయార్య క్షత్రియ, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ చేవెళ్ల ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు, దప్పు చందు, రామా గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఉపేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రవికుమార్, ఊరడి రాంప్రసాద్, ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# తాత మధు తాటతీస్తాం

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి.**

**కొత్తూరు లో కేసిఆర్,తాత మధు,నవీన్ రెడ్డి ల దిష్టి బొమ్మ దగ్ధం**





**కొత్తూరు సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనని కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని అయన తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని, అలాంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిని దుర్భాషలాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, రాజ్యాంగ వ్యవస్థతో పాటు దళిత సమాజాన్ని అవమానించినట్లేనని అన్నారు. అధికారం కోల్పోయిన అనంతరం బీఆర్ఎస్ నాయకులు అహంకారంతో, విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ ఏమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు నల్ల టీ షర్ట్ లు ధరించి అసెంబ్లీ వద్ద రౌడీలుగా ప్రవర్తించడం సిగ్గు చెటని అయన పేర్కొన్నారు.తాత మధుసూదన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్, నాగరకుంట నవీన్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తాతా మధుసూదన్‌ను ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్సీలు తాత మధు,నవీన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జెనిగ జగన్,ఎర్రోళ్ల జగన్,ఉప్పల దయానంద్ గుప్తా,బాసు నాయక్,విష్ణు నాయక్,ఎమ్మె బాలరాజు,అక్కివాని గూడ రాజు, కమ్మరి జనార్దన్ చారి. కొర్ర రవి నాయక్, మాస్టర్ ఆంజనేయులు, ప్రవీణ్, ఖాజా, తేజ, చిల్కమర్రి నర్సింహా, తీగపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**తలకొండపల్లిలో ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దగ్ధం**

**తాత మధుపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్**





**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు మాట్లాడుతూ..అత్యున్నత రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ ను కించపరిచేలా తాత మధు మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు..గడ్డం ప్రసాద్ దళితుడు అయినందుకే ఇలా మాట్లాడారా? అదే స్పీకర్ స్థానంలో అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి ఉంటే ఇలానే మాట్లాడేవారా?" అని నిలదీశారు.10 ఏళ్లు అధికారంలో ఉండి దొర అహంకారంతో వ్యవహరించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పటికీ అదే అహంకారంతో మాట్లాడుతున్నారని,దళితులను,ఎస్సీ సామాజిక వర్గాన్ని అవమానించే ఇటువంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ తాత మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని,స్పీకర్ కు మరియు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని,వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,డేవిడ్,పబ్బతి వెంకటయ్య,జోగు రమేష్,కాడముని శ్రీశైలం,తలకొండపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,ఎన్ఎస్‌యుఐ తాలూకా ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్,మండల మైనారిటీ అధ్యక్షులు ఆరిఫ్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్--బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ

**రాళ్లు, కుర్చీలతో దాడులు.. పలువురికి గాయాలు**

**గాంధీ ఆస్పత్రికి తరలింపు.. పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత**





**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.పోలీసుల సమక్షంలోనే ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని పోలీస్ స్టేషన్ ఆవరణలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఇరువర్గాల మధ్య ఒక్కసారిగా వాగ్వాదం చోటుచేసుకుంది.అనంతరం పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రాళ్లు రువ్వడం, కుర్చీలు ఎత్తి విసిరే ప్రయత్నాలు జరిగినట్లు ప్రత్యక్షంగా ఉన్న వారు తెలిపారు.

ఈ ఘటనలో కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలకు తీవ్ర గాయాలైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.గాయపడిన వారిని వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**. 'గూండాయిజాన్ని సహించం'..**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ శ్రేణులు గూండాయిజానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించేది లేదని పేర్కొన్నారు.

**. జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నిరసన...**

మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇరువర్గాల నాయకులతో మాట్లాడి శాంతియుతంగా అక్కడి నుంచి పంపించారు. ఘటన నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.

# కల్వకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై నిరాధార విమర్శలు తగవు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్టు తిరుపతి ముదిరాజ్**

**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న నిరాధార,అసత్య విమర్శలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు జుట్టు తిరుపతి ముదిరాజ్ మంగళవారం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 10 ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.రోడ్లు,తాగునీరు,విద్య,వైద్య రంగాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యేను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి దిగజారుడు విమర్శలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యేపై విమర్శలు చేసేటప్పుడు మాటలు హద్దులు దాటకుండా చూసుకోవాలని,అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న ఎమ్మెల్యేపై పదేపదే అనవసర విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా ఇకనైనా ఎమ్మెల్యేపై నిరాధార విమర్శలు మానుకోండి! ప్రజలు అన్నీ గమనిస్తున్నారు!" అని హెచ్చరించారు.



# కేసీఆర్ చావు కోరిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళనలు

**అంజయ్య యాదవ్ పిలుపుతో నియోజకవర్గ వ్యాప్తంగా భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు**

**కొత్తూరులో సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దహనం**



**కొత్తూరు సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చావు కోరేలా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గంలోని మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మలను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శంకర్ వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేసీఆర్‌పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరచడమేనని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్యే హుందాగా వ్యవహరించాలని, చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి,యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం, నాయకులు కర్రోల లక్ష్మయ్య,జైపాల్, గోపాల్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో రూ.1.42 కోట్ల విలువైన హాష్ ఆయిల్ స్వాధీనం

**ఒకరి అరెస్ట్.. 11.319 కిలోల హాష్ ఆయిల్, సెల్‌ఫోన్ స్వాధీనం**

**కొత్తూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జునరెడ్డి వెల్లడి**



**కొత్తూర్ సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** కొత్తూర్ పోలీసులు, ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్ఓటీ), షాద్‌నగర్ జోన్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీగా హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా హాష్ ఆయిల్‌ను తరలిస్తూ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుంచి మొత్తం 11.319 కిలోల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1.42 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్ముల్‌నర్వలోని పి అండ్ జీ కంపెనీ రోడ్డు దాటి వెళ్లిన అనంతరం అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడిని హెచ్. ధృవ్ అలియాస్ ధృవ్ జోషి (30)గా గుర్తించారు. అతను మెద్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్‌కు చెందినవాడని, ప్రస్తుతం ఒడిశా రాష్ట్రంలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.అతని వద్ద ఉన్న కళాశాల బ్యాగ్‌ను తనిఖీ చేయగా 11 ప్యాకెట్లలో హాష్ ఆయిల్ లభించింది. ముదురు గోధుమ రంగులో చిక్కటి ద్రవ రూపంలో ఉన్న ఈ పదార్థానికి గంజాయి నుంచి తయారైన హాష్ ఆయిల్‌కు ఉండే ప్రత్యేకమైన ఘాటైన వాసన ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.విచారణలో నిందితుడు ఈ హాష్ ఆయిల్‌ను ఒడిశా రాష్ట్రానికి చెందిన రోహిత్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకుని, కొత్తూర్ పరిధిలో అవసరమైన వారికి విక్రయించేందుకు తరలిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ రవాణా ద్వారా ఆర్థిక లాభం పొందేందుకు కమిషన్ లేదా వాటా ప్రాతిపదికన పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 11 ప్యాకెట్లలో ఉన్న మొత్తం 11.319 కిలోల హాష్ ఆయిల్‌తో పాటు ట్విలైట్ పర్పుల్ రంగులోని రియల్‌మీ 12ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్ ఉంది. ఈ అరెస్ట్, స్వాధీనం చర్యలు షాద్‌నగర్ జోన్ డీసీపీ సి. శిరీష, షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, కొత్తూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# స్నేహం అంటే.. ఆపదలో అండగా నిలవడమే!

**చనిపోయిన స్నేహితుడి కుటుంబానికి రూ.33,500 సాయం**

**ఆలూర్ 1996 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మానవీయత**



**చేవెళ్ల, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):** కాలం మారిన దూరాలు పెరిగిన.. చిన్ననాటి స్నేహబంధం మాత్రం చెక్కుచెదరదని ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు తలారి కృష్ణ (చిట్టయ్య) ఆగస్టు 26న మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆపన్నహస్తం అందించారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న 1996 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.33,500 ఆర్థిక సహాయాన్ని కృష్ణ భార్య, పిల్లలకు అందజేశారు. మిత్రుడు తమ మధ్య లేకపోయినా.. ఆయన కుటుంబాన్ని ఒంటరిగా వదలబోమని భరోసా కల్పించారు. కలిసి చదువుకున్న రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు.. స్నేహితుడి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. నిజమైన స్నేహం మాటల్లో కాదు.. అవసరమైనప్పుడు చేసే సాయంలో కనిపిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 1996 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కమిటీ మండల యువజన అధ్యక్షుడిగా వినయ్‌గౌడ్

**చేవెళ్ల, సెప్టెంబరు 8 (ప్రజాజ్యోతి):**





ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా చేవెళ్ల మండల యువజన అధ్యక్షుడిగా గోటూరి వినయ్‌గౌడ్‌ను కమిటీ ఎన్నుకుంది. ఈ మేరకు కమిటీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కల్వ వీరేందర్ నియామక పత్రాన్ని జారీ చేశారు. 2026 ఆగస్టు 31 నుంచి 2027 ఆగస్టు 30 వరకు ఏడాది పాటు ఆయన ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు బాధితులకు అండగా నిలిచి, ప్రజల హక్కుల కోసం పనిచేయాలని కమిటీ సూచించింది. వినయ్‌గౌడ్ సామాజిక సేవ పట్ల ఉన్న ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని బాధ్యతలు అప్పగించినట్లు నియామక పత్రంలో పేర్కొన్నారు. కమిటీ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. తనను ఎంపిక చేసిన కమిటీ ప్రతినిధులకు వినయ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# చీపునుంతల గ్రామంలో ఘనంగా బోనాల సంబరాలు





**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామంలో బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా,భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి.గ్రామ దేవతలైన ఎల్లమ్మ,పోచమ్మ,మైసమ్మ తల్లుల ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా తలపై బోనం ఎత్తుకుని,డప్పు చప్పుళ్లు,భక్తి గీతాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ ఉత్సవాల్లో పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు,అమ్మవారి వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ అమ్మవారి విగ్రహాలు, మహాకాళి అవతారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం గ్రామం సుభిక్షంగా ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,పాలకవర్గం మరియు గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు,యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల సంబరాలను విజయవంతం చేశారు.

# మెహిదీపట్నం సింధు కళాశాలలో తొలి అడ్మిషన్ 2005లో.. యెన్కెపల్లి అర్చన గౌడ్‌కు ప్రత్యేక గౌరవం

తొలి అడ్మిషన్ తీసుకున్న అర్చన గౌడ్‌కు కళాశాల డైరెక్టర్ రామారావు చేతుల మీదుగా బహుమతి



**మొయినాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** మెహిదీపట్నంలోని సింధు కళాశాలలో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన అర్చన గౌడ్ 2005 సంవత్సరంలో మొట్టమొదటిగా అడ్మిషన్ తీసుకున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆమెను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రామారావు అర్చన గౌడ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి, తన చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ సింధు కళాశాలలో 2005లో తొలి అడ్మిషన్ తీసుకున్న అర్చన గౌడ్‌ను గుర్తుచేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమకు, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అర్చన గౌడ్‌ను సత్కరించి బహుమతి అందజేయడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కళాశాల యాజమాన్యం చూపిన గౌరవానికి అర్చన గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అర్చన గౌడ్ కుమార్తెలు తదితరులు పాల్గొన్నారు,

# పేదింటి ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**తలకొండపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె పూజ వివాహానికి కాంగ్రెస్ నాయకులు,చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాగుల కుమార్ యాదవ్ రూ.6000 రూపాయలు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు.వారి ఆర్థిక పరిస్థితిని 9వ వార్డు సభ్యులు గండికోట శ్రీకాంత్ ద్వారా తెలుసుకున్న కుమార్ యాదవ్ వెంటనే స్పందించారు.తన వంతు సహాయంగా 100 కిలోల బియ్యాన్ని కూడా అందిస్తామని ప్రకటించి,మంగళవారం ఉదయం పెళ్లి కుమార్తె తండ్రి కృష్ణయ్యకి అందించడం జరిగింది.ఈ సహాయానికి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య,జంగయ్య,కొప్పు యాదయ్య,కొప్పు రాములు,9వ వార్డు సభ్యులు గండికోట శ్రీకాంత్, గ్రామ యువకులు గుద్దేటి రాజు,లక్నమోని మహేష్,లక్నమోని రాజు,రెడ్డిమోని మహేష్,లక్నమోని శ్రీకాంత్,తౌటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్బంధాలు.. అరెస్టులతో బీఆర్ఎస్ గొంతు నొక్కలేరు

హామీల అమలుపై ప్రశ్నిస్తే అరెస్టులా?

అసెంబ్లీ వద్ద కేటీఆర్, హరీష్‌రావుల అరెస్టులపై బీఆర్ఎస్ ఆగ్రహం

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులపై అసెంబ్లీ వద్ద పోలీసులు దాడి చేసి అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలు, అరెస్టులకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు.



**. ఇంటివద్దే అరెస్ట్...**

శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు--5 పరిధిలోని శాంతిదీప్ కాలనీ, కాకగూడలోని తమ నివాసంలోనే పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.

పోలీసుల ద్వారా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నిర్బంధాలు, అరెస్టులతో బీఆర్ఎస్ పార్టీ గొంతును నొక్కలేరని స్పష్టం చేశారు.

**. 'ప్రజల పక్షాన పోరాటం ఆగదు'**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందిపోయి పోలీసులను ఉపయోగించుకోవడం సరికాదన్నారు."నిర్బంధాలు, అరెస్టులతో బీఆర్ఎస్ గొంతును నొక్కలేరు. ప్రజల పక్షాన మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.

# వేద మంత్రోచ్చారణలతో వైభవంగా సుదర్శన యాగం

**అల్వాల్ , సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ సుదర్శన యాగం రెండో రోజు మంగళవారం వేద మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆచార్యుల వేద మంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.యాగంలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల శ్రేయస్సు, సుఖసంతోషాలు, లోకకల్యాణం కోసం యాగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. యాగ కార్యక్రమాలను భక్తులు ఆసక్తిగా వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆచార్యులు విజయసారథి, ఆలయ అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రాము, ఆలయ సిబ్బంది, స్వామి శ్రీకాంత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్టు ద్వారా సిమెంట్ బస్తాల పంపిణీ




**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీకి చెందిన తెలగమల రమేష్,సోప్పరి మహేష్ మరియు పాపకంటి జంగయ్యలు తమ ఇంటి నిర్మాణంలో ఆర్థిక స్తోమత లేక అసంపూర్తిగా నిర్మించుకుని ఇబ్బంది పడుతున్నారు.వారి పరిస్థితిని గుర్తించిన గ్రామ సర్పంచ్ భుజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం పేదింటి నిర్మాణాల కోసం సిమెంట్ బస్తాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ సోప్పరి చంద్రశేఖర్,గుడి వైస్ చైర్మన్ ఢిల్లీ నిరంజన్,కుమ్మరి రవి,సోప్పరి కృష్ణయ్య,ఢిల్లీ శివ,తాండ్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**అల్వాల్ , సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** అల్వాల్ మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువు రోడ్డు పనులు, నిమజ్జన కొలను పనులను మంగళవారం కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. గణేష్ ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనానికి భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు పనులతో పాటు నిమజ్జన కొలను వద్ద మౌలిక వసతులు, పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఉత్సవాల నాటికి పనులన్నీ పూర్తయ్యేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శేఖర్, సూర్యకిరణ్, సంజు గౌడ్, బలవంతరెడ్డి, సాయిరాం గౌడ్, అక్రమ్ పాషా, బాలపీర్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో ఇందిరమ్మ ఇల్లు

బాధిత కుటుంబానికి ప్రొసిడింగులు అందజేత

**యాచారం సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** ఆత్మహత్యకు పాల్పడి మృతినొందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ దాదాపు ఏడాది క్రితం మొదటి విడతలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అశోక్ మృతితో ఇల్లు లేక దీనమైన పరిస్థితిలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలన్నా సంకల్పంతో గ్రామస్తుల కొందరి సహకారంతో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో ఆ కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇంటి స్థలం (హౌస్ సైట్) మంజూరు చేసింది. మంజూరైన ప్రొసీడింగ్ ఉత్తర్వులను ఎంపీడీవో రాధారాణి, సర్పంచ్ తొట్ల రమేష్ సమక్షంలో మృతుని భార్య రజనీకి అందజేశారు. అంతేకాకుండా ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరైనట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.



# విద్యార్థులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా



**కొత్తూరు సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఉచిత యూనిఫార్మ్స్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సిసి నరసింహ,వివోఏ వడ్ల సరిత,గ్రామ సంఘ అధ్యక్షుడు గట్టు అనురాధ,మోడీ సునీత, కుమ్మరి ఇంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు కాగుల కుమార్ యాదవ్ రూ.5000 విరాళం అందజేత

**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్,యాడవల్లి గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు తన వంతు సహాయంగా చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి,కాంగ్రెస్ నాయకులు కాగుల కుమార్ యాదవ్ రూ.5000 రూపాయలు మంగళవారం విరాళం అందజేశారు.దీంతో చుక్కాపూర్,యాడవల్లి గ్రామ పంచాయతీలపై తనకున్న గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సహాయానికి స్పందిస్తూ యాడవల్లిగ్రామానికి చెందిన లక్నమోని రాజు,లక్నమోని మహేష్ లు కాగుల కుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఆయన ఎల్లప్పుడూ ఇలాగే యువతను ప్రోత్సహిస్తూ,ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య,జంగయ్య,కొప్పు యాదయ్య,కొప్పు రాములు,9వ వార్డు సభ్యులు శ్రీకాంత్,గ్రామ యువకులు గుద్దేటి రాజు,లక్నమోని రాజు,లక్నమోని మహేష్,రెడ్డిమోని మహేష్,లక్నమోని శ్రీకాంత్,తౌటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వాలు విఫలం

డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

ప్రభుత్వాల అసమర్ధతతోనే నిరుద్యోగం పెరిగిపోతుంది

స్థానిక పరిశ్రమాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

మండల కేంద్రంలో ఘనంగా డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు




**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధత విధానాలతో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతుందని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, రాఘవేంద్ర అధ్యక్షతన మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు నిర్వహించారు. వెంకటేష్ మాట్లాడుతూ.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా 12 ఏళ్లుగా వారికి తీవ్ర అన్యాయం మాత్రమే మిగిల్చిందని చెప్పారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ ఉద్యోగ అవకాశాలను తగ్గిస్తుండగా, మరోవైపు నీట్, రైల్వే, బ్యాంకింగ్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా ప్రశ్నపత్రాల లీకులు జరుగుతూ విద్యార్థి, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రెండు ఏళ్ళు అవుతున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. స్వయం ఉపాధి రుణాలపై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. మరోవైపు జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ప్రభుత్వమే స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకొని యువత ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి పి జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివశంకర్, మహేష్, దినేష్, కవిత,ప్రశాంత్,శివ, హఫీజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే

దళితుల పట్ల అక్కసుతో పరుష పదజాలం

తాత మధును ఎమ్మెల్సీ నుంచి భర్తరఫ్ చేయాలి

దేశ చరిత్రలో ఏనాడు జరగని దుర్ఘటన

కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు తునికి రమేష్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి)** గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని మేడ్చల్ జిల్లా ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తునికి రమేష్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం అలియాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని, అలాంటిది ఒక దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను పట్టుకొని అంతటి అసభ్య పదజాలంతో దూషించడం బీఆర్ఎస్ పార్టీ యొక్క అహంకారానికి, దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అధికారం పోయే సరికి అహంకారంతో ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించడం కనీస బాధ్యత అని,దళిత స్పీకర్‌ను అవమానించడం అంటే మొత్తం దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. తక్షణమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు మరియు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు.స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు..రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనన్నారు.తక్షణమే తాత మధు స్పీకర్ కీ క్షమాపణ చెప్పాలనీ,వెంటనే అతని పైన ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను ఉద్దేశించి అసభ్య పదజాలంతో మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. పదవుల అహంకారంతో ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్‌ను అవమానించడం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా భావించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో హుందాతనం, పరస్పర గౌరవం పాటించాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజ్యాంగ విలువలు, సామాజిక గౌరవాన్ని కాపాడే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కమఠం కృష్ణారెడ్డి, రాంప్రసాద్ గౌడ్, వెంకటేష్, బస్వారెడ్డి, శశాంక్ (బన్నీ), తదితరులు పాల్గొన్నారు..

# తాతా మధుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన భీమ్ భరత్, మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు

తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా భగ్గుమన్న చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

తాతా మధు దిష్టిబొమ్మ దహనం.. ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్

తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: భీమ్ భరత్

వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్ నాయకుల డిమాండ్






మొయినాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు భీమ్ భరత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభాపతి, దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్‌పై కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమన్నారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సభా గౌరవాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. "ఇది ఒక వ్యక్తిపై చేసిన దాడి కాదు.. రాజ్యాంగంపై దాడి" అని భీమ్ భరత్ పేర్కొన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తాతా మధు వెంటనే స్పీకర్‌కు, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తక్షణమే తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనలో భాగంగా తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షుడు మానయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పరిగిలో కాంగ్రెస్ నిరసన

తాతా మధు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్

**పరిగి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పరిగి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్న స్పీకర్ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని అన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత విమర్శలు, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని తెలిపారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆయనపై తగిన చర్యలు తీసుకుంటూ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పరిగి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతర



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్, టిఎన్జీవోస్ పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫకృద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమానికి టిఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని ముజీబ్, సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ రెడ్డి, సోమిరెడ్డి, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, పూర్ణచందర్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు వారి మధ్య ఐక్యతను పెంపొందించేలా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టిఎన్జీవోస్ పాఠశాల విద్యాశాఖ కేంద్ర ఫోరం నాయకులు, సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సమన్వయంతో వ్యవహరించారు. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ముజీబ్ ఆకాంక్షించారు.

# ప్రజలే మీకు బుద్ధి చెప్తారు

సంక్షేమ పథకాల చిట్టా ప్రజల వద్దకు చేర్చాం

విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీశైల్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :-** గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగ భృతి, భూమిలేని రైతులకు ఏడాదికి 12,000 రూపాయలు అందజేస్తామని మాయమాటలు చెప్పి తప్పించుకుందని విమర్శించారు. అట్టి పథకాలను వంద రోజులల్లోనే అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచిన అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అమలు చేయకుండా వదిలేసిన సంక్షేమ పథకాల బాకీ కార్డులను ప్రజల వద్దకు చేరవేశామని చెప్పారు. ఇక మిగిలింది ప్రజల వంతు వారే మిమ్ములను నిలదీస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాలం చెల్లిన పాల ప్యాకెట్ల పంపిణీ

అంగన్వాడీ టీచర్ నిర్వాకంతో అవాక్కైన గర్భిణీ



**యాలాల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** వానా కాలం చదువులతో, మిడిమిడి జ్ఞానంతో అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయనడానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది యాలాల మండల పరిధిలోని అచ్యుతాపూర్ అంగన్వాడి కేంద్రం. కాలం చెల్లిన పాల ప్యాకెట్ ని 9 నెలల గర్భిణీకి ఇచ్చి చేతులు దులుపుకుంది అంగన్వాడీ టీచర్ జోత్న్స . పాల ప్యాకెట్ మేనిఫ్యాక్చర్ డేట్, ఎక్స్పైరీ డేట్ కూడా తెలివనంత అజ్ఞానంలో అంగడివాడి టీచర్లు ఉన్నారనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనం. అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాలపై ఎంత పట్టు కలిగి ఉన్నారనడానికి ఇది సజీవ సాక్ష్యం. ఆ తొమ్మిది నెలల గర్భిణి తాను చూడకుండా ఆ పాలను గనుక సేవిస్తే తనకు పుట్టబోయే శిశువుపై ఎంత ప్రభావం పడుతుందో అన్న భయాందోళనలో ఆ గర్భిణీ ఉండిపోయింది. గర్భిణి చదువుకున్నది కాబట్టి ఎక్స్పైరీ డేట్ చూడగలిగింది. అది నిరక్షరాస్యులైన గర్భిణీలు ఆ పాలను గనుక సేవిస్తే తల్లి బిడ్డలకు ఇబ్బంది కలిగి ఉండేది. ఇకనైనా అంగన్వాడీ కేంద్రాలపై ప్రభుత్వ అధికారులు, విజిలెన్స్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాలం చెల్లిన పాల ప్యాకెట్ ఇచ్చి చేతులు దులుపుకున్న అంగన్వాడీ టీచర్ జోత్న్స పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, బాధిత గర్భిణి డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అంగన్వాడీ సూపర్వైజర్లలో, అధికారులలో చలనం వస్తుందో లేదో వేచి చూడాలి.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**– విద్యార్థినులకు కలెక్టర్ దీపక్ తివారీ సూచన**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి):** విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేట మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి సాంఘిక శాస్త్రం తరగతిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులను ప్రాథమిక హక్కులు, విధులపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్య ద్వారానే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని తెలిపారు. గత సిలబస్‌పై కూడా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం భోజనశాల, స్టోర్, వంటగదులను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనానికి సిద్ధం చేసిన వంటకాలను తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో మౌలిక వసతులపై ఆరా రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి స్థలం ఆక్రమణలకు గురికాకుండా ఆవరణ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జెడ్పీ సీఈఓ సుధీర్, డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ రాజకీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కేసీత్‌ను టార్గెట్ చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు
అధికార మదంతో ప్రతిపక్షంపై దాడుల ? ప్రతిపక్షాన్ని భయపెట్టాలనుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు
కేసీఆర్ ఇంటి వద్ద ఉద్రిక్తతలకు కాంగ్రెస్‌దే బాధ్యతా
ఒకరిని రెచ్చగొట్టి.. మరొకరిని అరెస్ట్ చేయడమేనా ప్రజాస్వామ్యం?
చట్టం అందరికీ సమానంగా ఉండాలి చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 08 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి నిన్న జరిగిన కాంగ్రెస్ గుండా రాజకీయ నాయకులు పై మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా,ప్రతిపక్ష నేత కేసీఆర్ నివాసం వద్ద చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని చౌడాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యలపై శాసనసభలో పోరాడాల్సిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రతిపక్ష నేత నివాసం వద్దకు చేరుకుని కాంగ్రెస్ రాజకీయ గుండాలు ఉద్రిక్తతలకు కారణమవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ పోటీకి హద్దులు ఉంటాయని,ప్రత్యర్థుల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాజకీయ ఒత్తిడి,భయానక వాతావరణం సృష్టించే సంస్కృతిని ప్రజలు అంగీకరించరని సుధాకర్ రెడ్డి అన్నారు.అధికార బలంతో ప్రతిపక్షాన్ని అణచివేయాలని చూస్తే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కేసీఆర్ నివాసం వద్దకు భారీగా ప్రజలను సమీకరించడం,ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడేలా వ్యవహరించడంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.పోలీసులు ఎవరి ఆదేశాలతో వ్యవహరించారు రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని కోరారు.అదే సమయంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అరెస్ట్ చేయడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు.ఒకవైపు అధికార పార్టీ నేతలు ప్రతిపక్ష నేత నివాసం వద్దకు వెళ్లడం,మరోవైపు ప్రతిపక్ష నేతలను అడ్డుకుని అరెస్ట్ చేయడం ఇది సమాన చట్టపాలనా లేక రాజకీయ కక్ష సాధింపా అని నిలదీశారు.చట్టం అధికార పార్టీకి ఒకలా,ప్రతిపక్షానికి మరోలా పనిచేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుంది.అని ఆయన ప్రశ్నించారు.పోలీసులు రాజకీయ కక్ష సాధింపులకు సాధనంగా మారకుండా,చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని సూచించారు.కేసీఆర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై కూడా ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి,తప్పు ఎవరిదైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.రాజకీయ ప్రత్యర్థులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా చట్టం తన పని తాను చేయాల్సిందే అన్నారు.పోలీసు వ్యవస్థను రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించడం వెంటనే ఆపాలి.అధికార బలంతో ప్రతిపక్ష గొంతును నొక్కాలని చూస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు అని సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.కేసీఆర్ నివాసం వద్ద జరిగిన మొత్తం వ్యవహారంపై నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని,బాధ్యులు ఏ పార్టీకి చెందిన వారైనా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాస్వామ్యమే శాశ్వతం.అధికార బలంతో ప్రతిపక్షాన్ని భయపెట్టాలని చూస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారంటూ వారు హెచ్చరించారు.

## బీఆర్ఎస్ నేతల విడుదల కోసం పోలీస్ స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్టుల నేపథ్యంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో చెంగోముల్, దోమ, కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం పరిగి పోలీసులతో మాట్లాడిన కొప్పుల మహేష్ రెడ్డి, అరెస్టయిన పలువురు బీఆర్ఎస్ నాయకుల విడుదల చేయించారు. విడుదలైన వారిలో పార్టీ మండల అద్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అరవింద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ తోపాటు సర్పంచ్ రామచంద్రయ్య, సామ్య నాయక్, సురేందర్ రెడ్డి, ప్రవీణ్ ఉన్నారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, నాయకుల అరెస్టులు సరైన విధానం కాదని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అంబేద్కర్ విగ్రహం దగ్గర చేరుకొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రభుత్వం ప్రజల వ్యతిరేక విధానాల పై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారూార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఏకాంబరి రామ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో

కంజర్ల విజయలక్ష్మి





**బషీరాబాద్ సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి , జలాల్పూర్, ఇస్మాయిల్పూర్, గ్రామ అడవి ప్రాంతంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీఏకాంబరేశ్వరరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా రామలింగేశ్వర స్వామి వారిని సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కంజర్ల విజయలక్ష్మి ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అడవి ప్రాంతంలో సప్త కోణాల నడుమ వెలసిన శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి శ్రావణమాసం ముగింపు సందర్భంగా తాండూర్ నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల నుంచి కర్ణాటక నుంచి భారీ ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది, రైతులందరికీ మంచి పంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ వారు బుల్లెట్ శ్రీనివాస్, అక్బర్ బాబా, అనిల్ కుమార్ గౌడ్, జగదీష్, షేక్ సైబన్, ఆలయ కమిటీ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో తల్లి కొడుకుల మృతి

-ఘటన స్థలాన్ని పరిశీలించిన రూరల్ సీఐ
-గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించిన పోలీసులు
-వివరాలు వెల్లడించిన రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి





తాండూరు సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :- తాండూరు మండలం కోటబాస్పల్లి,ఐ నెల్లి గ్రామాల శివారులో గల ఓ ఇంటిలో (ఇంద్ర రెడ్డి నగర్)ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు వచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకున్న రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరణ్ కోట్ ఎస్సై వినోద్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇట్టి ఘటనపై విచారిస్తుండగా కొత్లాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి రమేష్ అనే వ్యక్తి వచ్చి అట్టి ఇంటిలో పడి ఉన్న శవాలను గుర్తించినట్లు పోలీసులు వివరించారు. మృతి చెందిన ఆడమనిషి తన చిన్న అక్క కమ్మరి తుల్జమ్మ(46) కాగా మగ మనిషి మా అక్క కొడుకు కమ్మరి నరేష్(26) అని గుర్తుపట్టి ఇట్టి విషయంపై పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు దారుడు చెప్పిన విధంగా తన అక్క తుల్జమ్మ తన కుటుంబ సభ్యులతోపాటు కోటబాస్ పల్లి గ్రామంలో నివాసం ఉంటుందని ఆమె కొడుకు నరేష్ కు కర్ణాటక రాష్ట్రం మిరానంకు చెందిన మౌనికతో గత నాలుగు సంవత్సరాల క్రితం పెళ్లి జరిగిందని చెప్పారు. మృతుడు నరేష్ కు ఒక పాప పుట్టిందని అయితే మౌనిక, నరేష్ దంపతులు ఇద్దరు కూడ కుటుంబ తగాదాలతో తరచుగా గొడవలు పడి ప్రస్తుతం తన తల్లి గారింటికి మిరానంకు మౌనిక తన కూతురు భవానితో పాటు వెళ్లిపోయినట్లు చెప్పారు. దీంతో గత పది రోజుల క్రితం మౌనిక కోటబస్పల్లి వచ్చి తన మామ తో గొడవ పడి నీతో సంసారం చేయను నీతో కాపురం చేయడం ఇష్టం లేదని మౌనిక తన తల్లిగారింటికి వెళ్లిపోయిందని చెప్పారు. మా అక్క తుల్జమ్మ ఆమె కొడుకు నరేష్ లు కూడ పది రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదన్నారు. ఇద్దరి కోసం ఎంత వెతికినా ఎక్కడ సమాచారం దొరకలేదని ఈ రోజు తనకు వరుసకు కొడుకైన సాయికుమార్ ఫోన్ చేసి జినుగుర్తి గేటు దగ్గర ఉన్న ఇంద్రారెడ్డి నగర్ లో ఒక రూమ్ నందు ఇద్దరు వ్యక్తులు చనిపోయి ఉన్నారని తెలియడం తో వెంటనే వచ్చి అక్కడ చూసేసరికి మా అక్క తుల్జమ్మ, ఆమె కొడుకు నరేష్ ఏదో పురుగుల మందు తాగి చనిపోయినారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.

## మాటలకు హద్దు.. రాజకీయాల్లో సంస్కారం ఉండాలి!

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాతా మధు వ్యాఖ్యలను ఖండించిన
వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కలాల్ నర్సింలు గౌడ్



**బషీరాబాద్, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి:** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ, నవల్గా కలాల్ నర్సింహులు గౌడ్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత వ్యాఖ్యలకు హద్దులు ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పదవుల గౌరవాన్ని కాపాడే విధంగా రాజకీయ నాయకులు బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని సూచించారు.ప్రజా సమస్యలు, విధానాలపై ఆరోగ్యకరమైన చర్చ జరగాలని, పరస్పర విమర్శలు వ్యక్తిగత దూషణలకు దారితీయకూడదని నర్సింహులు గౌడ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో సంస్కారం, పరస్పర గౌరవం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. స్పీకర్ పదవిని అవమానించే స్థాయికి దిగజారడం మాత్రం రాజకీయ సంస్కారం కాదు.

**బిఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలి**

ఇదేనా మీ రాజకీయ భాష?
ఇదేనా మీ నాయకుల సంస్కారం? అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రతి పదవికి ప్రతి వ్యక్తికి గౌరవం కల్పించింది.
ఆ గౌరవాన్ని కాపాడడం మనందరి బాధ్యత ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలే సరియైన సమాధానం చెప్తారని కలాల్ నర్సింలు గౌడ్ అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ధారూర్, సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి):** 11 కేవీ విద్యుత్ తరిగోపుల ఫీడర్ లైన్ చెట్ల కొమ్మలు తొలగింపు మరియు మర్మమతులలో భాగంగా బుధవారం విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నాని మండల విద్యుత్ ట్రాన్స్కో ఏఈ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఉదయం 9: 30 నుంచి సాయంత్రం 03 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉందన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఆయన కోరారు.

## స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన యాలాల కాంగ్రెస్

స్పీకర్ ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు
కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ నాయకులు
ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్




యాలాల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా అవమానించారంటూ మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భీమప్ప నిప్పులు చెరిగారు. మంగళవారం యాలాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి కూడా బాయిల్ చేసి అనంతరం పోలీస్ స్టేషన్లో తాత మధుపై ఫిర్యాదు నందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్థానానికి కనీస గౌరవం ఇవ్వకుండా ఏకవచనంతో సంబోధించడమే కాకుండా, తీవ్ర అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం బీఆర్ఎస్ నేతల అహంకారానికి, దళిత వ్యతిరేక మనస్తత్వానికి అద్దం పడుతోందని మండిపడ్డారు.బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, అమర్ రెడ్డి నాయకులు,తదితరులు పాల్గొన్నారు